సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 1 ఆగస్టు 2024 పేజీలు 10

## అరెస్టులకు దారి తీసిన విద్యార్థి నాయకుల

# అసెంబ్లీ ముట్టడి

- బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి కనీసం 30% నిధులు కేటాయించాలి
- విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి.
- పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్య రంగానికి బడ్జెట్లో నిధులు పెంచి కనీసం 30% నిధులు కేటాయించాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరుతూ బుధవారం పిడిఎస్యు ,పి వై ఎల్ విద్యార్థి నాయకులు అసెంబ్లీని ముట్టడించారు. అసెంబ్లీ వద్ద ఉన్న ఐదు ఇంచల భద్రత వలయాలను ఛేదించుకొని మెరుపు వేగంతో ఒక్కసారిగా నినాదాలు చేస్తూ మెయిన్ గేటు ముందు ఆందోళనకు దిగారు.

## అక్రమ నిర్మాణం చేపట్టే వారిపై

# చర్యలు తీసుకోండి

### ఆకుల సతీష్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 40, బాచుపల్లి లో 15.26 ఎకరాల ప్రభుత్వంలో ఎన్ఓసి లేకుండానే 1.18 ఎకరాల భూమిని ధరణి నందు ప్రవేట్ భూమి పట్టాగా మార్చుకోవడమే కాకుండా అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని కాంపౌండ్ వాల్ నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం ఆకుల సతీష్ బాచుపల్లి ఎమ్మార్వోకి పూల్ సింగ్ ను కలిసి పూర్తి ఆధారాలతో పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 40/బి, బాచుపల్లి నందు 1.18 ఎకరాల ప్రభుత్వ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తికి పట్టా భూమిగా రెవెన్యూ రికార్డులు మార్చడంపై పలు సందేహాలు కలుగుతున్నాయని అన్నారు. సర్వేనెంబర్ 40 బాచుపల్లి నందు 15.26 ఎకరాల లావణ్య భూమి కలదని ఈ పట్టా భూములు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బాచుపల్లి నందు కల 40 దళిత కుటుంబాలకి వ్యవసాయ చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల్లో సర్వేనెంబర్ 39, 40 దాదాపు 30 ఎకరాల పైచిలుకు ప్రభుత్వ లావణ్య పట్టా భూమిని దళిత కుటుంబాల నుంచి లాక్కొని హెచ్ఎండిఏ ద్వారా ప్లాట్లుగా విభజించి దాదాపు 1000 కోట్లపై పైచిలుకు వ్యాపారం చేయడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ లావణ్య పట్టా భూమిని ఆక్రమం మార్గంలో ప్రవేట్ పట్టా భూమిగా మార్చుకొని, దాన్ని రిజిస్ట్రేషన్లు చేయించుకోవడంపై తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ జరిపి, అక్రమంగా ఒక ఎకరం 18 గుంటల ప్రభుత్వ భూమి ప్రైవేటు భూమిగా మార్చిన రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని, ఈ విధంగా ప్రభుత్వ లావణ్య పట్ట భూమిని ప్రైవేటు వ్యక్తులకి దార దత్తం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే ప్రభుత్వం స్వాదీనం చేసుకోని, ప్రజావసరాలకి వినియోగించాలని లేదా 1.18 ఎకరాల ప్రభుత్వ భూమిని మూడు దశాబ్దాలుగా వ్యవసాయం చేసిన దళిత కుటుంబాలకి పంపకం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ప్రసాద్, ముఖేష్, స్వామి, మాధవరావు, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కులు ఆహ్లాదంగా ఉండాలి

## జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పార్కులు పచ్చదనంతో ఆహ్లాదానికి నెలవుగా ఉండాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి పిలుపునిచ్చారు. అందుకోసం పచ్చదనం పెంపుకు మరింత కృాఎషి జరగాలన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని యూసుఫ్ గూడ సర్కిల్లో కృాఎష్ణకాంత్ పార్కు ,యూసుఫ్ గూడ బస్తీ, బోరబండ, ఆర్కే కాలనీ , కల్యాణ్ నగర్లలో అధికారులతో కలిసి జడ్సీ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృాఎష్ణకాంత్ పార్కు ఎంతో చారిత్రాత్మకమైనదని దాని ప్రత్యేకతను కాపాడుకుంటూ మరింతగా పచ్చదనంతో ఉట్టిపడేలా చర్యలు చేపట్టాలన్నారు. పార్కులోపల ఎటువంటి చెత్త సహా గ్రీన్ వేస్ట్ లేకుండా చూడాలని, చెట్లను సంరక్షణకు నిరంతరం చర్యలు తీసుకుంటూ నూతన మొక్కలను నాటాలని జడ్సీ ఉపేందర్రెడ్డి ఆదేశించారు. వాకింగ్ సహా కుటుంబంతో సేద దీరేందుకు వచ్చే ప్రజానీకం పార్కులోపలి పచ్చదనంతో ఎంతో ఆహ్లాదాన్ని పొందేలా తీర్చిదిద్దాలన్నారు. కాలనీలలో పారిశుద్ధ్య పనులను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని వ్యర్థాలను ఎప్పటికపుడు తొలగించాలని సూచించారు. రహదారులపై వరద నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, గుంతలను ఎప్పటికపుడు పూడ్చివేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ఎంటమాలజీ ఆధ్వర్యంలో తగు నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి ఆదేశించారు. ఆయన వెంట డీసీ నాయక్ , అనీల్కుమార్, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర ఘరానా దొంగను అరెస్టు చేసిన మీర్‌చౌక్ పోలీసులు

## సుమారు రూ.9లక్షల విలువైన వస్తువుల స్వాధీనం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మీర్‌చౌక్ పోలీసులు అంతర్ రాష్ట్ర ఘరానా దొంగను పట్టుకుని ,అతనివద్ద నుంచి సుమారు రూ.9లక్షల విలువైన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి బుధవారం సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....బెంగుళూరు సౌత్ ఉత్తరహల్లి మెయిన్ రోడ్డు కేంగేరి విటిసిలోని డి.ఎస్.మ్యాక్స్ సుప్రీమ్‌వద్ద నివసించే నిందితుడు బి. చలపతి (41) ఇతను వృత్తిరీత్యా ఫోటోగ్రాపర్.గత ఆరు సంవత్సరా లుగా ఫోటో షూట్‌ల గిరాకి రాకపోవడంతో, ఆర్థిక ఇబ్బందులను ఏదుర్కొంటున్నాడు. ఇటీవలే అతనికి కాలికి గాయం అయింది.ఏలాగైన డబ్బులు సంపాదించేందుకు తగిన పథకాన్ని రచించాడు. ఇతనికి ప్రొఫెషనల్ కెమెరాలపట్ల బాగా అనుభవం ఉంది. ఖరీదైన కెమెరాలను అద్దెకు, ఫోటోగ్రాఫర్లవద్దనుంచి తీసుకునేందుకు తగిన పథకాన్ని రచించాడు. అందులో భాగంగా ఈనెల 24వ తేదిన బెంగుళూరునుంచి హైదరాబాద్ నగరానికి వచ్చి,నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని ఓ లాడ్జిలో నకిలీ గుర్తింపు కార్డులను సృష్టించి, బసచేశాడు. ఇతను యూసుఫ్‌గూడలోని యునిక్ డ్రీమింగ్ కెమెరా రెంటల్స్ యాజమాని పి. దత్తాత్రిని కలిశాడు. తన పేరు మనోజ్ అని పరిచయం చేసుకున్నాడు. తనకు అద్దెకుగాను ఒకరోజుకోసం నగరంలోని వివిధ పేరుగాంచిన ఫోటోలను తీసేందుకు సోనీ ఎ7ఎ53తో జి–మాస్టర్ లెన్స్ కెమెరా కావాలని, అందుకుగాను ఒక్క రోజు కెమెరాలకు అద్దె రూ.9,000ల చొప్పున ఒప్పందం చేసుకుని, అడ్వాన్స్‌కింద రూ.3వేలు ఇతరులద్వారా గూగుల్ పే చేయించాడు. అద్దె పేరిట తీసుకున్న కెమెరాను ఈనెల 30వ తేదిన మధ్యాహ్నం అబిడ్స్‌లోని జగదీష్ మార్కెట్‌కు వెళ్ళేందుకు ఎం.జి.బి.ఎస్. బస్ స్టేషన్‌నుంచి బయలుదేరుతుం డగా, అంతకుముందే,ఈ నిందితుడిమీద బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును పోలీసులు సీరియస్ తీసుకుని,అతని ఆచూకికోసం ఏదురుచూస్తుండగా,మంగళవారం ఎం.జి.బి.ఎస్. ఆవుట్ గేట్‌వద్ద అనుమానస్పదంగా తిరుగుతుండగా, మీర్‌చౌక్ పోలీసులు వలపన్ని నిందితుడిని పట్టుకుని,అతనివద్ద సుమారు రూ.9లక్షల విలువైన పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. స్నేహ మెహ్రా తెలిపారు. ఇతనిమీద కర్ణాటక రాష్ట్రంలోని పలు పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు నమోదు అయినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసును అదనపు డి.సి.పి. షేక్ జాంగీర్,మీర్‌చౌక్ ఏ.సి.పి. వేంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ ఆర్. రవీందర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ దిలీప్‌కుమార్, డి.ఎస్.ఐ. ఎల్. నర్సింహా,ఏ.ఎస్. ఐ.శివశంకర్ ,హెచ్.సి. సిహెచ్. శ్రీనివాసరావు,పి.సి. సంతోష్, బి. అనిల్‌కుమారవి. సాయి కిరణ్ గౌడ్‌లు పాల్గొని, అంతర్ రాష్ట్ర ఘరానా దొంగను పట్టుకుని రిమాండ్‌కు తరలించారు.

# డా. వైయస్ఆర్ హాయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం సవరించిన 33/2007 జివోను అమలు చేయాలి

- తెలంగాణ ఇనాందారుల వంశపారంపర్య అర్చక సమాఖ్య విజ్ఞప్తి
- సమస్యల పరిష్కారం కోసం అడ్‌హాక్ కమిటి ఏర్పాటు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసుప్రింకోర్టు, శాసనసభ తీర్మానాన్ని అధికారులు అమలు చేయకుండా తెలంగాణ ఇనాం దారుల అర్చక సమైక్యను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చిలుకూరి బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు, సంఘం గౌరవ అధ్యక్షులు రంగనాధన్ అన్నారు. తెలగాణ ఇనాందారుల వంశ పారంపర్య అర్చక సమైక్య సమావేశం బుధవారం ఎల్బీనగర్‌లోని తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం భవనంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అర్చకుల హక్కులు, ఇనాం భూముల సంరక్షణ,లు సమస్యల పరిష్కారం కోసం నూతన హడాక్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్బంగా రంగరాజన్ మాట్లాడుతూ అర్చకుల పోరాటాలతో 2007లో వై.యస్. రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 30/87 జి.వో ను 33/2007 గా సవ రించిందన్నారు. ఇప్పటికీ 17 సంవత్సరాలు కావస్తున్న సవరించిన చట్టాన్ని అధికారులు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఆలయాల భూములు ధరణిలో ఇనాంధార్ అనుభవదారుడి కాలం పహానీల నుండి తొలగించడంతో గ్రామాల్లోని వంశ పారంపర్య అర్చకులు లబ్ది పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకుల నుండి ఇనాం భూముల మీద క్రాప్ లోన్స్ రావడం లేదన్నారు. కోర్టు, శాసనసభ అమలు చేయాలని చెప్పినా అధికారులు జీవోను అమలు చేయకపోవడం సమంజసం కాదన్నారు. అప్పటి వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం సవరించిన ఈ చట్టాన్ని ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసుతదని ఈ సందర్బంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. 439 జివో తెలంగాణ అర్చక సమైక్య రూపొందించిన చట్టాన్ని 2019 నుండి ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్నారని వారు గుర్తు చేశారు. అర్చకుల సమస్యను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కు వివరించామని తెలిపారు. అర్చక సమైక్య సభ్యులకు మేలు కోరే విధంగా తీసుకున్న నిర్ణయాలు, సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసుకున్న నూతన హడాక్ కమిటి సభ్యులం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విన్నవిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అర్చక సమైక్య అధ్యక్షులు యాదగిరిగుట్ట రిటైర్డ్ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు వి. రామానుజాచారి, ఎస్టీ చారి తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులకు దారి తీసిన విద్యార్థి నాయకుల అసెంబ్లీ ముట్టడి

**మొదటి పేజి తరువాయి :** ఈ ముట్టడిలో పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు పి మహేష్, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరి సాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణలు మాట్లాడారు.. ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి ఉద్యోగుల ఖాళీలపై అసెంబ్లీలో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్న విద్యారంగం మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టకపోవడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి కనీసం 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి కేవలం 7.36% నిధులు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. రూ 2 లక్షల 97 వేలకోట్ల బడ్జెట్ లో కేవలం రూ 21 వేల కోట్లు విద్యారంగానికి కేటాయించడం తీవ్రమైన నిర్లక్ష్యం అన్నారు. ఈ కేటాయింపులు కేవలం టీచింగ్ ,నాన్ టీచింగ్ సిబ్బంది జీతభత్యాలకే సరిపోవు అన్నారు. విద్యారంగానికి సరిపోయే నిధులు కేటాయించకుండా విద్యా కమిషన్ ఏర్పాటుచేసినా ఉపయోగం లేదన్నారు. బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగులు కాంపిటేటివ్ పరీక్షలు వాయిదా వేయాలని ఆందోళన చేస్తా ఉంటే, అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నేడు దాటవేత ధోరణిని ప్రదర్శిస్తుందన్నారు. ఇది విద్యార్థులను, నిరుద్యోగులను తీవ్రమైన మోసం చేయడమే అన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు విద్యాశాఖకు ప్రత్యేకమైన మంత్రి లేకపోవడం సరి కాదన్నారు. దీంతో విద్యారంగ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రంలో దాదాపు రూ 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు పెండింగ్ లో ఉన్నాయన్నారు. వాటికి ప్రత్యేకమైన గ్రాంట్లు విడుదల చేసి యుద్ధ ప్రాతిపదికను విద్యార్థులకు చెల్లించాలన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, డి శ్రీకాంత్, జన్నారపురాజేశ్వర్, గడ్డం శ్యామ్, మస్తాన్, పి ఓ ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధరావత్ రవి, వనమాల సత్యం, నాయకులు కంచనపల్లి శ్రీనివాస్, రానా ప్రతాప్ , పి.శ్రీనివాస్ సామా పాపయ్య, సంతోష్,కార్తీక్ సింహాద్రి, బండి రవి, పాపయ్య ఉమా శంకర్, వంశీ,రహీం, గణేష్, భరత్, వేణు తోపాటు వందమంది నాయకులను అరెస్టు చేసి హైదరాబాదు నగరంలో వివిధ పోలీస్ స్టేషనులకు తరలించారు.

# సికింద్రాబాద్ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే 200 కోట్ల నిధులను విడుదల చెయ్యాలి

## లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ ; బుద్ధభవన్ జంక్షన్ వద్ద ఉన్న సికింద్రాబాద్ 200 సంవత్సరాల వేడుకల సందర్బంగా ఏర్పాటు చేసిన స్తుపానికి బుధవారం లస్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. 2006 జూన్ నెల లో అప్పటి ముఖ్య మంత్రివర్యులు శ్రీ రాజశేఖరరెడ్డి గారు సికింద్రాబాద్ నగరం ఏర్పడి 200 సంవత్సరాలు పూర్తి అయినా సందర్బంగా ప్రత్యేక ఏర్పాటు చేసిన వేడుకలకు అప్పటి ముఖ్యమంత్రివర్యులు శ్రీ రాజశేఖర్ రెడ్డి హాజరై సికింద్రాబాద్ కు 200 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు... అయితే అనంతపురం జరిగిన ప్రమాదం లో రాజశేఖర్ రెడ్డి మరణించిన విషయం తెలిసేందే.. .... ఈ వేడుకలు జరిగి దాదావు 18 ఏళ్ళు పూర్తి కావస్తున్న ఇంత వరకు ఏ ప్రభుత్వాలు కూడా చిల్లి గవ్వ విడుదల చేయలేదు... ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో హైదరాబాద్ నగరానికి 10వేల కోట్లు వీడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం అందులో నుంచి సికింద్రాబాద్ కు 200 కోట్లు కేటాయించి సికింద్రాబాద్ కు న్యాయం చేయాలనీ పవన్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.... నిధుల కేటాయింవు లో సికింద్రాబాద్ కు అన్యాయం జరుగుతుందని, అందుకే ప్రత్యేక జిల్లా డిమాండ్ చేసూన్నమని ఆయన అన్నారు.. .. ఇటీవల విజయవాడ లో జరిగిన జయంతి వేడుకల్లో కూడా వారి ఆశయాలకు అనుగుణగంగా నడుచుకుంటానని ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ప్రకటించారాని అందుకే గారి ఆశయాలకు అనుగుణంగా ఆయన సికింద్రాబాద్ కు ప్రకటించిన 200 కోట్ల ప్రత్యేక ప్యాకేజి ని అమలు పరచాలని ముఖ్య మంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో 2006 లో స్థానిక కార్పొరేటర్ గా కార్యక్రమం లో పాల్గొన్న అంతేల్లి మల్లికార్జున్ గౌడ్ నేడు నిర్వహించిన పాలాభిషేక కార్యక్రమం లో పాల్గొన్నారు.... అంతే కాకుండ బాలరాజ్ యాదవ్, మిట్టపల్లి బాబురావు,జగ్గయ్య శైలందర్, జగదీశ్వర్ గౌడ్, వాటర్ వర్క్స్ రిటైర్డ్ ఇంజనీర్ శ్రీ సంగం జగదీశ్వర్,సికింద్రాబాద్ నియోజకవర్గం కన్వీనర్ శ్రీ కొండల్ వెంకటేశ్వర్ రావు, ముషీరాబాద్ కన్వీనర్ రాజేష్, అశోక్ చారీ, కృష్ణ ముదిరాజ్ రవీందర్ సాగర్, ముక్క శ్రీనివాస్, హరి చారీ, అంబులెన్సు సురేష్,

## దాశరథి, సినారెలను

# ఆదర్శంగా తీసుకోవాలి



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల మహేంద్ర హిల్స్ అంకుషాపూర్ నందు దాశరధి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలు సి. నారాయణ రెడ్డి జయంతి ఉత్సవాలను వురస్కరించుకొని కళాశాల నందు ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డా.తిరునగరి శరత్ చంద్ర ప్రముఖ యువ కవి సినీగేయ రచయిత అతిథిగా ఉపన్యాసం చేయడానికి కళాశాలకు విచ్చేశారు. దాశరధి కృష్ణమాచార్య జీవితం సాహిత్యం అనే అంశం మీద ఉపన్యాసించారు. అలాగే తెలుగు సాహిత్యానికి దాశరధి కృష్ణమాచార్య చేసిన సేవను కొనియాడుతూ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అలాగే సి నారాయణరెడ్డి జయంతిని వురస్కరించుకుని వారి జీవితం వారు తెలుగు సాహిత్యంలో చేసిన కృషిని తెలియజేశారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి స్నేహలత కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి సేవ చేసిన మహనీయుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వారి ఆదర్శాలను నెరవేర్చాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు శాఖ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి స్నేహలత సీనియర్ అద్యాపకులు విజయలక్ష్మి మేడం తెలుగు శాఖ మిగతా అధ్యాపక బృందం విద్యార్థులు కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు.



# ఈవెంట్ పరిశ్రమ ఎదుగుదలకు కృషి

- టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు
- ఘనంగా తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ వేడుకలు
- కొలువుదీరిన నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ




హైదరాబాద్, జూలై 30, 2024: ఈవెంట్ పరిశ్రమ ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఆళ్ల బలరాం బాబు తెలిపారు. తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ కొలువుదీరిన సందర్భంగా హైదరాబాద్‌లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ 6వ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యున్నత ప్రమాణాలతో పరిశ్రమగా ఎదుగుదలను కొనసాగిద్దామన్నారు. తెలంగాణా ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ అసోసియేషన్ పరిధిలో వివిధ సంఘాల ఎన్నికలు ఈనెల 7 నుంచి 21వ తేదీ వరకు జరిగాయన్నారు. ఈ ఎన్నికలలో నెగ్గిన కార్యవర్గాలు రెండేళ్ల పాటు కొనసాగుతాయని చెప్పారు. ఈ ఎన్నికలు అత్యంత పారదర్శకంగా జరిగాయన్నారు. ఏ విషయంలోనూ రాజీ పడకూడదని ఎన్నికైన ఆఫీస్ బేరర్లు, వర్టికల్ అసోసియేషన్ నాయకులకు తెలిపారు. టీసీఈఐ దేశంలోని ఈవెంట్ పరిశ్రమలో ట్రెండ్ సెట్టర్ అన్నారు. ఈవెంట్ పరిశ్రమ మన వైపు చూస్తుందన్నారు. ఈ సందర్భంగా గౌరవ అతిథి రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి రోసిరెడ్డి మాట్లాడుతూ ఈవెంట్ ఇండస్ట్రీ భవిష్యత్తు ఎంతో ఆశాజనకంగా ఉందన్నారు. రాబోయే సంవత్సరాల్లో విదేశీ మారకపు ఆదాయాల పరంగా ఇది పర్యాటక పరిశ్రమను కూడా అధిగమిస్తుందన్నారు. భారతదేశం ప్రపంచంలోని అత్యంత అందమైన స్మారక చిహ్నాలు, చారిత్రక ప్రదేశాలను కలిగి ఉందన్నారు. ఈవెంట్ పరిశ్రమ వీటిని ప్రధాన గమ్యస్థానాలుగా ప్రమోట్ చేయగలిగితే, ఈవెంట్ పరిశ్రమ వేగంగా ఒక ట్రిలియన్ డాలర్ల పరిశ్రమగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని చెప్పారు. భారతదేశ ఈవెంట్ పరిశ్రమను కొత్త శిఖరాలకు ఎదగాలంటే.. ఈవెంట్ మేనేజర్‌లకు అవగాహన కల్పించడం, శిక్షణ ఇవ్వడం కీలకమన్నారు. అప్పుడు విదేశీయులకు భారతదేశం ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది అశోక్ రామ్‌కుమార్ మాట్లాడుతూ ఈవెంట్ ఇండస్ట్రీ ఎక్సలెన్స్ స్థాయిని నిరంతరం పెంచిందన్నారు. టీసీఈఐ నిర్వహించిన ఈవెంట్‌లు విశేషమైన కాలిబర్, ఉన్నత ప్రమాణాలు, నాణ్యత, వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించాయని చెప్పారు. పరిశ్రమ మొత్తం ఏకతాటిపైకి వచ్చిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో వంద శాతం పోలింగ్ జరిగిందన్నారు. గెలిచిన, గెలవని వారి మధ్య స్నేహం మెచ్చుకోదగినదన్నారు. బృందంగా పని చేయడం అపారమైన శక్తిని అందిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా స్టార్టప్ ఎంట్రప్రెన్యూర్ విశాల రెడ్డి వుయ్యాల మాట్లాడుతూ ఇవ్వడం అనేది టీసీఈఐ సభ్యుల ప్రాథమిక గుణమన్నారు. ఈ ఔదార్యత మీ అందరిలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు.

## గద్దర్ అవార్డులకు సంబంధించి సినీ పరిశ్రమ పెద్దలు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, నిర్మాతల మండలి చొరవ తీసుకోవాలి

### డా.జి.వి. వెన్నెల గద్దర్ విజ్ఞప్తి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: డా. సి.నారాయణ రెడ్డి 39 వ జయంతి ఉత్సవం సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్దర్ అవార్డుల ప్రధానం విషయంలో సినీరంగం స్పందించక పోవటం పై తన అసంతృప్తిని వ్యక్తం చేశారని గద్దర్ కుమార్తె డా .జి. వెన్నెల గుర్తు చేసుకున్నారు . ప్రఖ్యాత సినీనటుడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత చిరంజీవి స్పందించి, గద్దర్ నిరంతర శ్రామికుడు, ఆయన పేరుతో గద్దర్ అవార్డు ఇవ్వటం ఎంతో సముచితమని గద్దర్ అవార్డు స్వీకరిస్తామని అనడం ఎంతో సంతోషంగా ఉందని అంతే కాకుండా ఈ విషయంలో ఫిల్మ్ ఛాంబర్ మరియు నిర్మాతల మండలి చొరవ తీసుకోవాలని సూచించడం ను తాను స్వాగతిస్తున్నానని అమే ఆనందాన్ని వ్యక్తం చేశారు .అదే విషయంగా గద్దర్ అవార్డులను స్వీకరిస్తామని స్పందించిన నిర్మాత శ్రీ. తమ్మారెడ్డి భరద్వాజ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అమే వెల్లడించారు. తన తండ్రి పట్ల గౌరవం తో గద్దర్ అవార్డుల పురస్కారం అందజేస్తున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గద్దర్ కుమార్తె డా.జి.వి . వెన్నెల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. గద్దర్ సినీ పరిశ్రమకు చెందిన రచయితల సంగంలో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లో సభ్యులని గత 45 సం. రాలుగా సినీ పరిశ్రమతో సంబం, దముందని మన భూమి చిత్రం ద్వారా నటుడిగా గాయకునిగా చిత్రసీమకు పరి చయమయ్యారని గద్దర్ కుమార్తె డా.జి.వి వెన్నెల గద్దర్ తెలిపారు. గద్దర్ అవార్డులకు సంబందించి సినీ పరిశ్రమ పెద్దలు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ మరియు నిర్మాతల మండలి చొరవ తీసుకోవాలని డా.జి.వి. వెన్నెల గద్దర్ విజ్ఞప్తి చేసారు.

# 'రాష్ట్రంలో వెయ్యి గ్రంథాలయాలు నెలకొల్పుతాం': డా.రియాజ్

- గ్రంథాలయాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేస్తాం –డా.రియాజ్
- మూడు నెలలుగా ఔట్ సోర్సింగ్ వేతనాలు లేవు: ఉద్యోగుల ఆవేదన



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ టీఎన్జీవోస్ యూనిట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శాగంటి అయోధ్య, కార్యదర్శి బొల్లం మహేందర్,ఉద్యోగుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మెన్ రియాజ్‌ను సీసీఎల్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్‌రియాజ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాకం కు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో గ్రంథాలయ ఉద్యమం కీలక భూమికి వహించిందన్నారు. తెలంగాణ రాష్ట్రసాధనలో గ్రంథాలయ ఉద్యోగులు క్రియాశీలక భూమిక వహించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రంథాలయ సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ఉద్యోగుల సంఖ్యను పెంచుతామని హామీ ఇచ్చారు. కేరళ,ఉత్తరప్రదేశ్‌లో ఉన్నట్లుగా మన రాష్ట్రంలో విస్తృతంగా గ్రంథాలయాల సంఖ్యను పెంచుతామన్నారు. సుమారు 1000గ్రంథాలయాలు ఉండేలా లక్ష్యంగా చేసుకుని తమ ప్రభుత్వం గ్రంథాలయాల పునర్వికాసానికి దోహదపడుతుందన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో తాను సమావేశాలకు క్రమం తప్పకా హాజరవుతున్నట్లు తెలిపారు. గ్రంథాలయ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని రియాజ్ హామీ ఇచ్చారు. పౌరగ్రంథాలయ సంస్థ సంచాలకు ఏవీఎన్ రాజు మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యోగులు పెట్టిన 7 డిమాండ్లల్లో 6 డిమాండ్ల పరిష్కారానికి తాము సుముఖంగా ఉన్నమని, వచ్చే బోనాల వేడుకల సమయంలోగా శుభవార్తలు వింటారని గ్రంథాలయ ఉద్యోగులకు హామీ ఇచ్చాడు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వెతలు: గ్రంథాలయ సంస్థ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మూడునెలలకు పైగా వేతనాలు అందడం లేదని వాపోయారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కాలపరిమితిని పొడిగించాలని కోరారు.కాంట్రాక్టు వ్యవస్థ కాకుండా రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన్నట్లుగా సంస్థనుండి జీతాలు అందేలా చూడాలని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వ్యవసాయ కూలీలకూ బ్యాంకు రుణాలు రద్దు చేయాలి : వడ్లమూరి

హైదరాబాద్ /మేజర్ న్యూస్ : తెలంగాణ లో రైతులకు మాత్రమే కాకుండా, వ్యవసాయ కూలీల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రైతులు ముసుగు లో భూస్వామ్య వర్గం కు ప్రజా ధనాన్ని దోసి పెడుతున్నారని ఆరోపించారు. పంటలు. వ్యవసాయం చేసేది రైతు కూలు అని గుర్తు చేశారు. వీరంతా మెజారిటీ దళిత బహుజన ఎస్సీ. ఎస్టీ. బీసీలని అని తెలిపారు. శ్రమ తో వ్యవసాయం ఉత్పత్తి ని రాబట్టేది వ్యవసాయ కార్మికులు అని అన్నారు. రైతు కులీలను గుర్తించాలని. గ్రామం స్థాయిలో గుర్తింపు కార్డులు ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. రైతులకు పూర్తి అన్యాయం జరుగుతుందని వారికి ఎటువంటి ప్రభుత్వం చేయూత లేదన్నారు. వ్యవసాయ కార్మికుల కు ఐదు వేల కోట్ల తో ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఎస్సీ. ఎస్టీ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి రైతు కూలీల బ్యాంకు రుణాలు తక్షణమే మాఫీ కి చర్యలు చేపట్టాలని. సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి. ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క లను డిమాండ్ చేసారు.

## నగర సిటీ పోలీస్ కమిషనరేట్‌లో పదవి విరమణ పొందిన అధికార,సిబ్బందిని సత్కరించిన నగర సి.పి. కె. శ్రీనివాసరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారహిల్స్ రోడ్డు నెం.12లోని నగర పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో నగర పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బందికి నగర పోలీస్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి బుధవారం ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించి, వారిని ఘనంగా సత్కరించారు. బుధవారం రోజున 1అడిషనల్ డి.సి.పి.ఎస్. రంగారావు, 1 ఇన్‌స్పెక్టర్ మహ్మద్ గౌస్ ఖాన్, 12 మంది ఎస్.ఐ.లు,19 మంది ఏ.ఎస్.ఐ.లు,3 హెచ్.సి.లు ఉన్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నాకు మీ కుటుంబ సభ్యులతోకల్సినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. అందరికి పదవీ విరమణ శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. మీరందరు పోలీస్ శాఖకు కనీసం 35నుంచి 40ఏళ్ళపాటు పోలీసు శాఖలో ఉండి తమవంతు సేవలు అందించారు,మీరందరు శాంతిభద్రతల పరిరక్షణలో ఎంతో కీలక పాత్రను పోషించారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం ఎన్నో సవాళ్లలు ఏదురుకుంటామని, మన ఉద్యోగం ప్రజలతో మమేకమై,ప్రజలకోసంచేసే ఉద్యోగంఅని ఆయన చెప్పారు. పోలీసు శాఖకు మంచి పేరు రావడానికి కారణం అందరు సమిష్టిగా విధులు నిర్వహించడంవల్లనేనని, రిటైర్‌మెంట్ జీవితం పోలీసు శాఖనుంచి రావల్సిన అన్ని రకాల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేవిధంగా తనవంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. రిటైర్‌మెంట్ అనంతరం ఆ భగవంతుడు మీరందరిని ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుతున్నట్లు,మిగిలిన శేష జీవితం మీ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆయన కోరారు. పోలీసు శాఖ తరపున మీకు,మీ కుటుంబాలకు ఏల్ల వేళలా సహాయ,సహకారం అందిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సి.పి. జె. పరిమళ హనా, చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్,ఏ.డి.ఓ. శ్రీదేవి తదితరులు,పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఎన్. శంకర్‌రెడ్డి,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. మీర్పెట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ లో బుధవారం అంగరంగ వైభవంగా శ్రీ ఎర్ర పోచమ్మ అమ్మవారి శిలా విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ,కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారం శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.



హైదర్ నగర్ లో నివసించే పేద కుటుంబానికి చెందిన ఒక యువకుడు కార్ యాక్సిడెంట్లో అతనికి కాలు పెరిగింది. అతని కాలికి ఆపరేషన్ చేయవలసిందిగా డాక్టర్లు తెలిపారు . బి ఎన్ బి వై ట్రస్ట్ ద్వారా వారికి ఆర్థిక సహాయం చేశారు. బి ఎన్ బి వై ట్రస్ట్ చైర్మన్ బి ఎన్ వీరూ యాదవ్ అతని పరామర్శించి త్వరగా కోలుకోవాలని అన్నారు.

# పాత్రికేయులు రాజకీయాల్లోకి రావలసిందే..!

## ( హైదరాబాద్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకాగ్రీవ తీర్మానం)



సోమాజిగూడ/మేజర్ న్యూస్: అవినీతి, నేర రహిత నిస్వార్థ సమాజం కోసం నిరంతరం కష్టపడే పాత్రికేయులు నేరుగా రాజకీయల్లోకి రావలసిన ఆవశ్యకత ఏర్పండిందని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్, తెలుగు రాష్ట్ర సంక్షేమ సంఘం, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పాత్రికేయుల రాజకీయ పార్టీ ఆవిర్భావం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జీరో బేస్ డ్ బడ్జెట్ పాలిటిక్స్, నవ సమాజ స్థాపన, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, నిరుద్యోగ యువత భవిష్యత్, అవినీతి – నేర రహిత, నిస్వార్థ సమాజ నిర్మాణం వంటి అంశాలపై ప్రముఖులు, మేధావులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జైళ్ల శాఖ రిటైర్డ్ ఐజి నర్సింహులు, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బిఎస్.రాములు, ఏడబ్ల్యూజేఏ జాతీయ అధ్యక్షుడు కె.కోటేశ్వర్రావు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరావు, ఏడబ్ల్యూజెఏ జాతీయ కో–ఆర్డినేటర్ గిరిరాజ్ బెలిదే హరినాథ్, ఏడబ్ల్యూజెఏ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు నామాల విశ్వేశ్వర రావు, ఏడబ్ల్యూజెఏ సలహాదారు గిరి రాజు, సామాజిక తెలంగాణ ఫ్రంట్ మహిళా నాయకురాలు, ఉద్యమకారిణి అరుణ, 'జీరో' బడ్జెట్ పాలిటిక్స్ మాధవ రెడ్డి, ఏడబ్ల్యూజెఏ తెలంగాణ ప్రధాన కార్యదర్శి బిఎల్ఎన్ ప్రసాద్, టిజేఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, ఏడబ్ల్యూజెఏ రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి, చింతకాయల వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రాజనర్సింహ, వెంకటరమణ, రవి, రవికుమార్, శ్రీనివాస్, బ్రహ్మం పలువురు సీనియర్ పాత్రికేయులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సామాన్య ప్రజలు తమ అభిప్రాయాలను పంపటానికి ఉచిత అంతర్జాలాన్ని అతిథులు ఆవిష్కరించారు.

# జోనల్ కమిషనర్ చౌహాన్‌ను కలిసిన పారిశుద్ధ్య కార్మికులు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసాపేట్ సర్కిల్ లో చాలా కాలం లో ఉన్న పారిశుద్ధ కార్మికుల సమస్యలపై జోనల్ కమీషనర్ అపూర్వ్ చౌహాన్ ని కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు నెలలుగా సానిటేషన్ కు సంబంధించిన సామాగ్రి (చీపురు కట్టలు, బ్లీచింగ్ ,సున్నం, పారలు, గంపలు, రేకులు, కొడవాళ్లు తదితర సామాగ్రి)ఇవ్వడం లేదు దయచేసి మీరు చొరవ తీసుకొని గత ఆరు నెలలకు సంబంధించిన సామాగ్రి మొత్తం ఇప్పించగలరు కోరారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన కార్మికులకు ఎస్ఎఫ్ఏ లకు ఎన్నికల డబ్బులు ఇవ్వలేదు అని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. బిఎల్వోలుగా పనిచేసిన సిబ్బందికి రావలసినటువంటి డబ్బులు, కొంతమంది ఎస్ఎఫ్ఏ లో రూట్ ఆఫీసర్ గా విధులు నిర్వహించారు. వారికి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన డబ్బులు ఇవ్వలేదు దయచేసి ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరు నీలం, హాజ్జ నర్సింహ, రమేష్, సాయి కుమార్,



లక్ష్మి పవన్, క్రిష్ణ,కుమార్, దేవరాజ్, మల్లికార్జున్, మల్లేష్ సంజీవ్ కుమార్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు..

# అంటూ వ్యాధులు రాకుండ తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య ఆధ్వర్యంలో వర్షాకాలం నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వంటి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాక్షన్ ప్లాన్ రూపొందించడానికి, సేవా దృక్పథం కలిగిన విద్యార్థులను వలెంటైర్లుగా ఎంపిక చేసుకోవడం, ఇంటింటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించుటకు గాను సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి జకియా సుల్తానా సరూర్నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి సుజాత ,సీనియర్ ఎంటమాలజిస్ట్ శ్రీమతి రజిని, హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్నగర్ సర్కిల్ల ఎస్.డబ్లు.యం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీమతి లావణ్య , శ్రీమతి నీలిమ , హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్నగర్ సర్కిల్ల ప్రాజెక్ట్ అధికారులు శ్రీ పి బలరాం , శ్రీమతి అశ్విని గారు, శ్రీ విక్రాంత్ రెడ్డి గారు, హయత్ నగర్, ఎల్బీనగర్ సరూర్నగర్ సర్కిల్ల అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ లు పాల్గొన్నారు.

# రోస్టర్‌ను కాదని అక్రమంగా ఇచ్చిన పదోన్నతులను రద్దు చేయాలి

## ఎస్జీటీ టీచర్, వికలాంగుడు బూర శ్రీనివాస్ డిమాండ్

హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లలో తనకు అన్యాయం చేసిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఎస్జీటీ టీచర్, వికలాంగుడు బూర శ్రీనివాస్ ఆవేదన చెందారు. ఈ మేరకు బుధవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిత్రుడు రెడ్డి రాజుల రాజయ్య తో కలిసి ఆయన మాట్లాడారు.. రోస్టర్ 56 లో లేనటువంటి ఎస్జీటీ టీచర్లు కూతాడి వనిత, గగులోతు ప్రసాద్ రావులకు పదోన్నతులు కల్పించి అర్హత ఉన్న తనకు జిల్లా విద్యాధికారి రోహిణి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్



ఎడ్యుకేషన్ కమిషనర్ నరసింహారెడ్డి లు అన్యాయం చేశారని తెలిపారు.. అర్హత లేకపోయినా అక్రమంగా వారి కల్పించిన పదోన్నతులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం లు స్పందించి వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయంగా తనకు రావాల్సిన పదోన్నతి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారనీ వాపోయారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయక, సర్వీస్ నిబంధనలు పాటించకుండా దివ్యాంగుడు అయిన తనకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే మిగతా వారి పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతా కుమారీలు వెంటనే స్పందించి వికలాంగుడి నైన తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. తనకు న్యాయం జరగని పక్షంలో లోకాయుక్తలో ఫిర్యాదు చేసి, తనకు న్యాయం దక్కేవరకు పోరాడుతానని బూర శ్రీనివాస్ పేర్కొన్నారు.

# పీఆర్‌సీ పెంచినందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల హర్షం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః తెలంగాణ సాంస్కృతిక సారథి కి పీఆర్‌సీ పెంచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల రాష్ట్రకార్యవర్గ సమావేశం రవీంద్రభారతిలో జరిగింది. సంస్థ అధ్యక్షులు అభినయ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలక భూమికను పోషించిన 583 మంది కళాకారులకు ఉద్యోగఅవకాశాలు నాటి ప్రభుత్వం కల్పించిందన్నారు. గత 9 సంవత్సరాలుగా ప్రభుత్వ అభివృద్ధికార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలను వివిధ గ్రామాల్లో విస్తృతంగా నిర్వహించి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచామన్నారు. తమ సేవలను గుర్తించి ప్రభుత్వం 30శాతం పీఆర్‌సీ కెటాయించి పెంచినందుకు ప్రభుత్వానికి ,సీఎం రేవంత్‌రెడ్డికి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ,తెలంగాణసాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావుకు ,సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణకు తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల పక్షాన అభినయ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానకార్యదర్శి యశపాల్, ఉపాధ్యక్షులు కోదారి శ్రీను, అంబటి వెంకన్న, కోశాధికారి బోడచంద్రప్రకాశ్, మహిళాకార్యదర్శి జలజ, కార్యవర్గసభ్యులు –స్వప్న, శ్రీనివాసరాజు, క్రాంతి, దేవతాసుధాకర్,విద్యానందాచారి తదితరులు పాల్గొన్నారు

# బిల్డింగ్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ విభాగంలో డిజిటల్ ప్రాజెక్టు డెలివరీ సొల్యూషన్‌లో విప్లవాత్మక మార్పులు.... సెయిన్సీస్ లిమిటెడ్




. సోమాజిగూడ/ మేజర్ న్యూస్: బిల్డింగ్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ విభాగంలో డిజిటల్ ప్రాజెక్టు డెలివరీ సొల్యూషన్లో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు గాను సెయిన్సీస్ లిమిటెడ్ ఆటో డెస్క్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి పని చేసేందుకు గానూ నిర్ణయించినట్లు సిన్స్ టెక్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు తరుణ్ బిష్తి ఆటో డెస్క్ టెక్నికల్ మేనేజర్ తృప్తి గాంధీ తో కలిసి తెలిపారు. బుధవారం నగరం లోని ఓ హోటల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. సాంకేతికం గా బిల్డింగ్ నిర్మాణ రంగంలో నిర్మాణాత్మక మార్పులను తీసుకు రానున్నట్లు తెలిపారు. తమ సంస్థల కలయికతో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన , నిర్మాణం మరియు నిర్వహణ విధానం లో విప్లవాత్మకమైన మార్పులను తీసుకు రానున్నట్లు వారు తెలిపారు. భవిష్యత్ లో ఈ రంగంలో పెను మార్పులు చేసి చూపిస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు.సమావేశం లో కష్టమర్ సక్సెస్ ఎగ్జిక్యూటివ్ టీ.మేఘన కృష్ణ,రీజినల్ సెల్స్ మేనేజర్ రాఘవ రామ , టెక్నో సెల్స్ మేనేజర్ కృష్ణ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నార్త్ జోన్ ఆధ్వర్యంలో భద్రత–సైబర్ క్రైమ్,డ్రగ్స్ నివారణ గురించి విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నార్త్ జోన్ డి.సి.పి. గీతాంజలి దేవాశ్రాయ్ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ ఆండ్రీవ్స్ స్కూల్‌లో విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ప్రధానంలో విద్యార్థుల భద్రత,సైబర్ క్రైమ్స్,డ్రగ్స్,ఆరోగ్యం,ఆన్‌లైన్ లావాదేవీలు,కమ్యూనికేషన్ తదితర అంశాలపై ప్రత్యేకంగా విద్యార్థులకు డి.సి.పి. తగిన అవగాహన కల్పించారు. డ్రగ్స్‌పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యంపట్ల ఏప్పటికప్పుడు తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.సి.పి.,ఇన్‌స్పెక్టర్,పాఠశాల ప్రిన్సిపల్,టీచర్లతోపాటు సుమారు 950 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగమే జీవితం కాదు... జీవితంలో ఉద్యోగం ఒక భాగం మాత్రమే

- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ అడిషనల్ సెక్రటరీ ఉప్పు వెంకటేశ్వర్లు...
- ఎలాంటి రిమార్క్ లేకుండా పదవీ విరమణ పొందడం గర్వంగా ఉంది.
- ఘనంగా పదవి విరమణ... ఆత్మీయ వీడ్కోలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఏఎస్ ఓ గా ఉద్యోగంలో చేరి ఐదు ప్రమోషన్లు పొంది, ఉన్నత స్థాయి అధికారి హోదాలో ఎలాంటి రిమార్కులు లేకుండా 34 సంవత్సరాలు ప్రభుత్వ సర్వీసులో ఉండి, ఆత్మ సంతృప్తితో పదవీ విరమణ పొందడం తన పూర్వజన్మ సుకృతం అని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ అడిషనల్ సెక్రటరీ ఉప్పు వెంకటేశ్వర్లు అన్నారు. ఉద్యోగం జీవితంలో ఒక భాగమేనని ఉద్యోగమే జీవితం కాదని ఎంత నియమ నిబంధనలతో మనం విధులు నిర్వహించిన అనుకోకుండా మనకు తెలియకుండానే దురదృష్ట వెన్నడుతుందని అన్నారు. అయినప్పటికీ తన 34 సంవత్సరాల సర్వీసు సాఫీగా సాగిందని ఆయన తెలిపారు. ఎం ఏ అండ్ యు డి లో అడిషనల్ సెక్రటరీగా బుధవారం పదవి విరమణ పొందిన సందర్భంగా ఆ శాఖ సిబ్బంది, ఉన్నతాధికారుల సమక్షంలో పదవి విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉప్పు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏఎస్ఓగా, ఎస్ఓగా, ఎంపీడీవో గా, సీటీవో గా, ఏఎస్ గా, డీఎస్ గా, జాయింట్ సెక్రటరీగా అడిషనల్ సెక్రటరీగా తాను పనిచేసిన సర్వీస్ కాలంలో ఎనర్జీ, రెవెన్యూ, జిఏడి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తదితర శాఖలలో పనిచేసి ఉన్నతాధికారులతో సత్సంబంధాలు నెలకొల్పి ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని సంతృప్తి వ్యక్తం చేశారు. తన సర్వీసులో దేశానికి సేవ చేసి, ఉమ్మడి రాష్ట్రంలో స్వాతంత్ర సమరయోధులకు సేవ చేసే అవకాశం లభించిందని, అదేవిధంగా వేలాదిమందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించే అవకాశం లభించినందుకు తాను చాలా గర్వంగా ఫీల్ అవుతున్నానని అన్నారు. ఉద్యోగం పొందిన తొలి రోజుల్లోనే ముఖ్యమంత్రి పేసి లో ఉన్న ఐఏఎస్ అధికారులతో సత్సంబంధాలు ఏర్పడి భవిష్యత్తులో మంచి అధికారిగా అనుభవానికి వునాది ఏర్పడిందని ఉప్పు వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంఏ అండ్ యుడి అడిషనల్ సెక్రటరీ వి.సైదా మాట్లాడుతూ ఉప్పు వెంకటేశ్వర్లు ప్రభుత్వ శాఖలో చేరిన తొలి రోజుల్లోనే తనకు మంచి పరిచయం ఏర్పడిందని, స్వాతంత్ర సమరయోధులకు ఆయన చేసిన సేవలు ఇప్పటికీ తనకు గుర్తు ఉన్నాయని అభినందించారు. ఆయన సర్వీసులో 30 ఏళ్ల పాటు సెక్రటేరియట్ లోనే సర్వీసులో ఉండి ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ రాష్ట్రంలోనూ ఎంతోమందికి సేవచేశారని వి.సైదా అభినందించారు. వి.వెంకటేశ్వర్లు పదవీ విరమణ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అడిషనల్ సెక్రటరీ మల్లారెడ్డి, విశ్రాంత డిప్యూటీ సెక్రటరీ లక్ష్మీనారాయణ, ఫుడ్ కమిషన్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఓ రెండ్ల రాజేష్, శాస్త్రి, ఉప్పు సత్యనారాయణ తదితరులు వి.వెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపగా, అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది అంతా బొకేలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. తన పదవి విరమణ సందర్భంగా ఆత్మీయ సత్కారం చేసిన సిబ్బందికి వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు.

# పదవీ విరమణ పొందిన సిబ్బందికి ఆత్మీయ సన్మానం





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషనలలో పనిచేస్తున్న 8 పోలీసు అధికారులు పదవీ విరమణ చేసారు.సైబరాబాద్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న చేవెళ్ల,దుండిగల్,సైబరాబాద్ ఆవరణలోని పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు బుధవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా వారిని సైబరాబాద్ జాయింట్ కమీషనర్ డి.జోయెల్ డేవిడ్ ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగరీత్యా పదవీ విరమణ సహజమని, ఇన్నిరోజులు ఉద్యోగరీత్యా బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారికి అందాల్సిన పారితోషికాలకు సంబంధించిన పత్రాలు, బెనిఫిట్ ఫండ్ నగదును అందించారు.ఈ కార్యక్రమంలో అధికారులు అడిషనల్ డివ్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ (అడ్మిన్) రవిచందన్ రెడ్డి, ఎస్టేట్ అధికారి ఆర్ఐ హిమాకర్,ఏఎస్ఐ , కో-ఆపరేటివ్ సొసైటీ ఇంచార్జి . మల్లేశం పాల్గొన్నారు.

## పాతబస్తీ అమ్మవారి ఊరేగింపులో,,, చిందులేసిన నటుడు బాబుమోహన్



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని వురానావుల్ లోని ముత్యాలమ్మ దేవాలయం పాలరం బండి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది.. డప్పు చప్పుళ్ళు డీజే పాటల మధ్య పోతురాజుల విన్యాసాలు అమ్మవారి ఘటం ఊరేగింపు లో నటుడు బాబు మోహన్, బుల్లితెర నటులు శైలజ, జయలలిత లు పోతురాజులతో కలిసి చిందులేసి చూపరులను ఆకట్టుకున్నారు... ఈ ఊరేగింపు గోళ్ళకిడికి, పార్దివాడ, గోళ్ళకిడికి, గల్బావీది మీదుగా తిరిగి దేవాలయానికి చేరుకుంది...ముత్యాలమ్మ గుడి ఆర్గనైజర్ గుండె శీను ఆధ్వర్యంలో ఈ ఊరేగింపులో భక్తులు భారీగా పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ లోని సెయింట్ జోసెఫ్ బెతని నవజీవన్ విద్యాలయ స్కూలు గోల్డెన్ స్కూల్ అవార్డు, బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు బెస్ట్ టాలెంటెడ్ సైన్స్ అవార్డు ఎక్సలెన్సీ అవార్డు సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా నవజీవన్ పాఠశాలలో నిర్వహించిన అవార్డు వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థినీ విద్యార్థులకు అవార్డు ను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో 5 అవార్డు సొంతం చేసుకోవడం ఆనందంగా ఉందని భవిష్యత్తులో కూడా ఇలాంటి అవార్డులు మరెన్నో సొంతం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు కాంగ్రెస్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీజే ఆధ్వర్యంలో.... మహిళా పాత్రికేయురాలు ఆరిఫా ఖానమ్‌కు ఘన సన్మానం



చార్మినార్, మేజర్ న్యూస్: సమాజంలోని పేద, పీడిత, తాడిత వర్గాల గొంతుకగా నిలిచిన ఏకైక మహిళా పాత్రికేయురాలు అరిఫా ఖానమ్ అని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిన్ (ఎంపీజే) తెలంగాణ సంస్థ కొనియాడింది. ఇటీవల నగరానికి వచ్చిన అరిఫా ఖానమ్ ను ఎంపీజే ఫైనాన్స్ సెక్రెటరీ హమీదుద్దీన్ షకీల్ ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ప్రతికూల పరిస్థితుల్లో సైతం 'ది వైర్' ద్వారా, ఆమె ప్రజల పక్షాన నిలబడడం అభినందనీయమన్నారు. పత్రికా రంగంలో ఆమె అందించిన సేవలు శ్లాఘించదగినవన్నారు. నిజమైన జర్నలిజం అంటే ఇదేనని నిరూపించిన పాత్రికేయురాలు అరిఫా ఖానమ్ అని ఆయన పేర్కొన్నారు. నేటి జర్నలిస్టులకు ఆమె ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు.

## బి.సి. ఈ గ్రూప్ పట్ల చూపుతున్న శ్రద్ధ ఇతర బి.సి. గ్రూప్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: బి.జె.పి, నగర శాఖ ఆధ్వర్యంలో బి.సి.లోగల ఏ,బి,సి,డి. గ్రూప్‌లకు చెందిన విద్యార్థులకు అందజేసే స్కాలర్‌షిప్‌ల వెంటనే విడుదల చేయాలంటూ మంగళవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌వద్ద నిరసన ధర్నాను నిర్వహించారు. ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో బి.జె.పి.,బి.జె.వై.ఎం,బి.సి.మోర్చాతోపాటు బి.సి.లోని ఏ,బి.,సి.,డి.గ్రూప్‌లకు చెందిన వివిధ కులాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.జె.పి. నేతలు మాట్లాడుతూ రాష్ట్ర బి.సి.లోని "ఈ" గ్రూప్‌పట్ల చూపుతున్న శ్రద్ధ ఏ,బి.,సి.,డి. గ్రూప్‌ల పక్షపాతం చూపుతుందని,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బి.సి.లోని ఏ,బి,సి,డి. గ్రూప్‌లకు చెందిన విద్యార్థులకు వెంటనే స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

### పర్యావరణ ప్రేమికులు మాధవరావు దంపతులు



వనస్థలిపురం. మేజర్‌న్యూస్ఃపర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందని పర్యావరణ ప్రేమికులు మాధవరావు దంపతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం శ్రీ లక్ష్మీనర్సింహ్మాస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హయగ్రీవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ పరిసరాలలో తులసి మొక్కను నాటారుమాధవరం దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రకృతిని మనమే కాపాడుకోవాలని ప్రతి ఒక్కరు తమ ఆనందంలో, ముఖ్యమైన రోజులలో తప్పకుండా వాటి గుర్తుగా ఒక మొక్కని నాటి తమ వంతు బాధ్యతగా ప్రకృతిని కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వీరితో పాటు వృక్ష జీవి డాక్టర్ మార్కండేయులు, రామ్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళలకు చేయూత అందిస్తున్న

## 'ఆర్‌జే ఇన్స్పిరేషన్ హ్యాండ్స్' లోగో ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఆర్‌జే ఇన్స్పిరేషన్ హ్యాండ్స్ సేవా కార్యక్రమాల్లో విభిన్నత చూపుతున్న సంస్థ అని డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు (తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మెన్)అన్నారు. రవీంద్రభారతిలోసంస్థ లోగోను ఆవిష్కరించారు. గత మూడేళ్ళుగా సేవాకార్యక్రమాల్లో ఉంటూ, ప్రత్యక్ష్యంగా నేడు సేవా కార్యక్రమాలను అందిరికి చేరేందుకు లోగో ఆవిష్కరణతో ముందుకు వచ్చారు. సమాజంలో తమ వంతు కర్తవ్యంగా ఒంటరి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారిని ఆదుకునేందుకు చేయూతను అందించేందకు సంస్థ వ్యవస్థాపకులు ఉమాకార్తిక్ గొప్పసేవాకార్యక్రమాన్ని అందిస్తున్నారని వకుళాభరణం అభినందించారు. పాఠశాల ఫీజులు కట్టలేని ఒంటరి మహిళలకు రక్షణగా ఫీజులు కట్టేందుకు ఆర్ జే సంస్థముందుకు రావడం గొప్పవిషయమన్నారు.ఒంటరి మహిళల ఆర్థిక సమస్యలను తీర్చి చేదోడువాదోడుగా వుండేందకు ఈ సంస్థ ముందుకు రావడం గొప్పవిషయమన్నారు. ఆడంబరాలకు పోయి విచ్చల విడిగా డబ్బులు ఖర్చుపెట్టే వారు ఆర్‌జే ఇన్స్పిరేషన్ సంస్థలకు ఆర్థిక చేయూత నివ్వడం ద్వారా దాతలు మరెందరో ఒంటరి మహిళలకు చేయూత ఇచ్చేందుకు ముందుకు వచ్చిన వారవుతారని, దాతలు ముందుకు రావాలని డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తెలంగాణబీసీ కమిషన్ ఛైర్మెన్ ముఖ్యఅతిథిగా హాజరై సందేశమిచ్చారు.సంస్థకన్వీనర్ ఉమాకార్తిక్ మాట్లాడుతూ కరోనా కాలంలో కూడా ఎన్నో సేవాకార్యక్రమాలను అందివ్వడం జరిగిందన్నారు. ఒంటరి మహిళలను తల్లిదండ్రులు, అత్తమామలు ఆదుకోకుండా మరింత నిర్లక్ష్యం చేస్తున్నారని, ఒంటరి మహిళలు జీవన పోరాటం చేస్తూ తమ పిల్లల పాఠశాల ఫీజులు కూడ కట్టలేక ఒంటరి మహిళలు ఎన్నో ఇబ్బందులు పడ్తున్నారని ఉమాకార్తిక్ పేర్కొన్నారు. మొత్తం 30మందికి ఈ సందర్భంగా చూయూత అందిస్తున్నామన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో 15మంది ఒంటరి మహిళలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహకారాన్ని అందిం చామన్నారు.బాలలకు స్టీల్ వాటర్ బాటిల్స్ అందివ్వడం జరిగిం దన్నారు.9100154639 నెంబర్‌కు ఒంటరి మహిళలు సంప్రదించవచ్చునని తెలిపారు. లక్ష్మీకుమారి,అమ్మినపూర్ చంద్రరాణి,చక్రవర్తి లహరిక,తో పాటు ఉమాకార్తీక్ ఆత్మీయులు , స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 2 కొత్త స్టోర్లను ప్రారంభించిన తస్వ

హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్లో ఏఎస్ రావు నగర్, హిమాయత్ నగర్లలో రెండు కొత్త స్టోర్ లను ఘనంగా ప్రారంభించినట్లు ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ కు చెందిన భారతీయ వురుషుల దుస్తుల బ్రాండ్ తస్వా, ప్రముఖ డిజైనర్ తరుణ్ తహిలియానీ సగర్వంగా ప్రకటించారు. ఈ ముఖ్యమైన సంఘటన తన వివేకవంతులైన కస్టమర్లకు సాటిలేని ఫ్యాషన్, జీవనశైలి ఎంపికలను అందించడంలో ఈ బ్రాండ్ యొక్క తిరుగులేని నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఏఎస్ రావు నగర్, హిమాయత్ నగర్లలో వ్యూహాత్మక ప్రాంతాల్లో ఉన్న ఈ కొత్త దుకాణాలు నగరం, పరిసర ప్రాంతాల ప్రజల అధునాతన అభిరుచులకు అనుగుణంగా రూపొందించ బడ్డాయి. చక్కగా క్యూరేటెడ్ వెడ్డింగ్, అకేషన్ వేర్ ఫీచర్తో విభిన్న శ్రేణిలో దుస్తులు ఈ స్టోర్లలో లభిస్తాయి. అధునాతనమైన సౌకర్యాన్ని సజావుగా మిళితం చేసే సరికొత్త దృఎక్పథాన్ని ఈ దుకాణాలు అందిస్తాయి.కొత్త స్టోర్ను ఆవిష్కరించిన సందర్భంగా తస్వా చీఫ్ డిజైన్ ఆఫీసర్ తరుణ్ తహిలియాని మాట్లాడుతూ, తస్వా అనేది నా చిరకాల స్వప్నం. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ ద్వారా ఇది సాధ్యమైంది. వ్యక్తి యొక్క అత్యుత్తమ వ్యక్తీకరణను ఈ బ్రాండ్ పేరు సూచిస్తుంది. దాన్ని సాధించడానికి మేం చాలా కష్టపడి పనిచేశాం. చాలా కాలంగా, ఎత్నిక్ వేర్ అసౌకర్యంగా ఉన్నాయని నేను విన్నాను. తస్వా అనేది దానిని సరిదిద్దే ప్రయత్నం. మేం మా



వినియోగదారులైన భారతీయ వురుషులకు అద్భుతంగా తయారు చేయబడిన, అంతర్జాతీయ ప్రేరేపిత కలెక్షన్ ను అందించే దుస్తులను రూపొందించాం అని అన్నారు.ఈ ఆవిష్కరణపై తస్వా బ్రాండ్ హెడ్ ఆశిష్ ముకుల్ మాట్లాడుతూ, వురుషుల ఎత్నిక్ వేర్ కు సంబంధించి తస్వా తన అత్యుత్తమ ఉత్పత్తులతో, ప్రత్యేకమైన స్టోర్ అనుభవంతో బలమైన కస్టమర్ అనుబంధాలను గణనీయంగా నిర్మించింది. భారతీయ సందర్భాలకు తగిన పూర్తి స్థాయి ఉత్పాదనలతో, వురుషుల కోసం వివాహ దుస్తులు, ఉపకరణా లతో, హైదరాబాద్ వంటి పటిష్ట మార్కెట్ ఈ బ్రాండ్ను మరెంతో మంది వద్దకు తీసుకెళ్లడానికి మాకు అద్భుతమైన సామర్థ్యాన్ని అందిస్తుందని మేం నమ్ముతున్నాం అని అన్నారు.

# ఓసి సంఘం మేడ్చల్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షురాలుగా హన్సిక రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, హైదరాబాదులోని కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో ఓసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి నివాసంలో ఓసి సంఘం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఓసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కందనూరు వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఓసి సంఘంలోని అనుబంధ విభాగమైన విద్యార్థి విభాగానికి మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలుగా హాన్సిక రెడ్డి ని నియమించి నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కందనూరు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని మోడీ తెచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను దేశంలోని ప్రతి కుటుంబానికి తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కల్పించిన భారత ప్రధాని మోడీ కి దేశంలో అగ్రవర్ణ పేదలు అందరూ కృఎతజ్ఞతగా ఉండాలని కోరారు. సమావేశంలో విద్యార్థి విభాగం అధ్యక్షురాలు హన్సిక రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో వెలువడే ప్రతి ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ లో ఓసి అభ్యర్థులకు దరఖాస్తు రుసుం లేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా ఓసీలకు ఐదు సంవత్సరాలు వయోపరిమితి తగ్గించాలని ఆమె తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి ఓసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ, కె. వి సురేష్ కుమార్ రాయలసీమ ఐటీ విభాగం అధ్యక్షుడు, రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'విజయమాధవి' గురువులకు వందనం....బోనాల సందడి....!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడ మీ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి, తెలంగాణ బోనాలను పురస్కరించుకుని సాంస్కృతిక వేడుకలు బిర్లాప్లానిటోరియంలోని భాస్కర్ ఆడిటోరియంలో నిర్వహించారు.పలువురు గురువులను ఘనంగా సత్కరించారు. వ్యవస్థాపక అధ్యక్షులు విజయమాధవి కిశోర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలల నృత్యాలు సందడి చేసాయి. బాలలను ప్రోత్సహిస్తున్న గురువులను, పేరెంట్స్‌ను, ఆనందంగా పాల్గొంటున్న బాలలను విజయమాధవి అభినందించారు. రానున్న కార్యక్రమాల షెడ్యూల్‌ను ఆమె ప్రకటించారు. వివరాల కోసం -7416273368, 630595149నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. 'కృష్ణం వందే జగద్గురుమ్' శీర్షికన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు (రవీంద్రభారతిలో) 26 ఆగస్టున నిర్వహిస్తామన్నారు.'నేషనల్ లెవల్ డ్యాన్స్ మ్యూజిక్ ఫెస్టివల్' 18ఆగస్టు( వైజాగ్)లో'మధురమీనాక్షి అమ్మవారి మహోత్సవం' అక్టోబర్6 (మదురై)లో వరుసగా నిర్వహిస్తామన్నారు.



# అనాధలకు అండగా నాగార్జున విద్యాసంస్థలు

## కీర్తన అనాధ ఆశ్రమానికి బియ్యం, పప్పులు అందజేసిన యాజమాన్యం




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :సాగర్ రోడ్డు హస్తినావురం సెంట్రల్ కాలనీలోని నాగార్జున మాంటెస్సోరీ, ఐఐటీ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు బుధవారం కీర్తన అనాధ ఆశ్రమానికి ఆరు క్వింటాళ్ల బియ్యం, రెండు క్విటాళ్ల కందిపప్పు విరాళంగా అంద చేశారు. నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి జన్మ దినం సందర్భంగా పాఠశాలలో ఛారిటీ డే నిర్వహించారు. విద్యార్థుల నుంచి సేకరించిన సరకులకు తోడు యాజమాన్యం మరి కొంత కలిపి ఆశ్రమానికి విరాళంగా అంద చేశారు.ఈ సందర్భంగా నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని అభాగ్యుల పట్ల ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలని అన్నారు. చిన్నారులకు సమాజం పట్ల అవగాహన కల్పించి వారిని ఉన్నత విలువలు కల్గిన పౌరులుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. చిన్నారుల వ్యక్తిత్వ వికాసానికి తమ విద్యాసంస్థలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని విఠల్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల వైస్ ఛైర్ పర్సన్ జి. రజని విఠల్ రెడ్డి, సీ ఏ ఓ ఏ. శేషరావు, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, పాఠశాలప్రిన్సిపల్ కె. విజయ్ కుమార్ రావు, ఇన్చార్జిలు సవిత, వుష్పలత, అరుణ, దివ్య, ప్రియాంక, ఉష్రశీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 'ఈశ్వర్' సందడి..



హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ తనయుడు ఈశ్వర్ పుట్టినరోజు వేడుకలను సీసీఎల్ కార్యాలయంలో గ్రంథాలయ ఉద్యోగులు ఆత్మీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ పూర్వ ఛైర్‌పర్సన్ కే.ప్రసన్నారామ్మూర్తి పాల్గొన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# నెక్సస్ హైదరాబాద్ మాల్లో టెక్నినేషన్ 2.0

## – గృహోపకరణాలు, గాడ్జెట్ల అప్‌గ్రేడ్‌కు అవకాశం

## – ఆగస్టు 1 నుంచి 18వ తేదీ వరకు..

హైదరాబాద్, మేజర్ న్యూస్: కస్టమర్ల సౌకర్యార్థం నెక్సస్ హైదరాబాద్ మాల్లో టెక్నినేషన్ 2.0 ప్రారంభిస్తున్నామని నెక్సస్ సెలెక్ట్ మాల్స్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ నిశాంక్ జోషి తెలిపారు. ఈ టెక్నినేషన్ 2.0 లో భాగస్వామ్య బ్రాండ్ల వద్ద గాడ్జెట్లు, గృఎహోపకరణాలను అప్గ్రేడ్ చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశం ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఫస్ట్ ఎడిషన్ గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. ఈ రెండో ఎడిషన్ కోసం కస్టమర్లు ఎంతగానో ఎదురు చూస్తున్నారని తెలిపారు. నెక్సస్ హైదరాబాద్ మాల్ 50,000 షాపింగ్ పై రివార్డ్ కూడా అందిస్తుందని పేర్కొన్నారు. టెక్నినేషన్లో బజాజ్ ఎలక్ట్రానిక్స్, రిలయన్స్ డిజిటల్, బోస్, యాపిల్ ఇమాజిన్, హెచ్పీ వరల్డ్, లెనోవా తదితర బ్రాండ్లు కలవన్నారు. నెక్సస్ సెలెక్ట్ మాల్స్ను కస్టమర్లు సందర్శించినప్పుడు. వారు కోరుకున్న వాటిని పొందేలా చూస్తామన్నారు. ఈ సంవత్సరం, ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు టెక్నినేషన్లో పాల్గొనే బ్రాండ్ల వద్ద రూ. 49,999 కంటే ఎక్కువ షాపింగ్ చేసే వారికి బహుమతులను కూడా ఇవ్వనున్నామని తెలిపారు. ఆగస్ట్ 15న ప్రత్యేకమైన ఫ్రీడమ్ సేల్ ఆఫర్ కూడా కలదన్నారు. ఎంపిక చేసిన బ్రాండ్లపై అద్భుతమైన డీల్స్ ఉంటాయన్నారు. ఎలక్ట్రానిక్స్పై అధిక మొత్తంలో సేవింగ్స్, ప్రైజెస్ పొందే అవకాశం ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఈ సీజన్లో వచ్చే ఈ అవకాశాన్ని మిస్ కావద్దని కోరారు.

# ప్యాలస్ కాలనీలో నూతన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజా సింగ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గన్ ఫౌండ్రీ డివిజన్లోని ప్యాలెస్ కాలనీలో నూతన సిసి రోడ్డు పనులకు కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ ఆధ్వర్యంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ శంకుస్థాపన చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఇరువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. సుమారు 45 లక్షల రోడ్డు పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి ప్యాలెస్ కాలనీ రోడ్డు అధ్వాన పరిస్థితిలో ఉండడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే ,కార్పొరేటర్ ఎన్ని మార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన.. అనేక కారణాలతో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించడానికి ఇంతకాలం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందినీ తెలిపారు. ఎట్టకేలకు అధికారులు స్పందించి రోడ్డు పనులను ప్రారంభించడం కాలనీవాసులతోపాటు తమకు ఆనందంగా ఉందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓం ప్రకాష్, వేణుగోపాల్ లైన్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ , బజాజ్ కిషోర్, జ్ఞానేశ్వర్ వివేకానంద నిర్మల్ రాజ్ రాకేష్ శైలేందర్ రాజేష్ దీపక్ సోలంకి అజయ్ తుల్షన్ విజయ్ సింగ్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తప్పుడు పత్రాలను సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తప్పుడు పత్రాలను సృూష్టించి అక్రమంగా డబ్బులు తీసుకున్న కత్తిరెడ్డి ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులపై,నోటరీ స్థలానికి రెండు కోట్ల 75 లక్షల పైచిలుకు నష్టపరిహారము చెల్లించిన జిహెచ్ఎంసి సర్కిల్ -16 అధికారులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని అంబర్ పేట్ కు చెందిన కత్తిరెడ్డి లక్ష్మారెడ్డి పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై బుధవారం ఆయన అంబర్ పేట ఇన్స్పెక్టర్ అశోక్ ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం కత్తిరెడ్డి లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి కత్తిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పెద్దనాన్న కత్తిరెడ్డి రామ్ రెడ్డికి అంబర్ పేట్ ఇరానీ హోటల్ సమీపంలో వంశపారపర్యంగా వచ్చిన 232 చదరవు గజాల ఇల్లు ( ఇంటి నెంబర్ 2-2-90/35/1 టూ 4)ఉందని తెలిపారు. ఈ ఇంట్లో తనకు కూడా భాగస్వామ్యం ఉందని ఆయన పేర్కొన్నారు.అయితే అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుండడంతో జిహెచ్ఎంసి అధికారులు రోడ్డు వెడల్పులో భాగంగా తమ ఇంటిని కూల్చివేసి స్థలాన్ని తీసుకొని దాని తాలూకు నష్టపరిహారాన్ని చెల్లించారని తెలిపారు. అయితే తన వదిన అయినా ఎల్లారెడ్డి భార్య కత్తిరెడ్డి సులోచన, కుమారులు కత్తి రెడ్డి నరసింహారెడ్డి, కత్తిరెడ్డి రూపేందర్ రెడ్డిలు జిహెచ్ఎంసి కి తప్పుడు పత్రాలను సమర్పించారని ఆయన ఆరోపించారు. తన సోదరుడు కత్తిరెడ్డి ఎల్లారెడ్డి 1995లో చనిపోతే, ఆయన భార్య సులోచన కుమారులు 1997 ఎల్లారెడ్డి సంతకాన్ని ఫోర్జరీ చేసి ఇంటికి సంబంధించిన నోటరీని అక్రమంగా చేయించారని ఆయన పేర్కొన్నారు. ఈ తప్పుడు పత్రాలను వారు జిహెచ్ఎంసి కి సమర్పించారని ఆయన పేర్కొన్నారు. ఈ తప్పుడు పత్రాలపై జిహెచ్ఎంసి అధికారులు ఎలాంటి విచారణ జరపకుండా నోటరీ అయిన ఇంటికి సంబంధించి నష్టపరిహారం కింద కత్తి రెడ్డి సులోచన ఆమె కుమారులకు 2 కోట్ల 75 లక్షల 63 వేల 628 రూపాయలను చెల్లించారని ఆయన మండిపడ్డారు. ఆ ఇంటిలో తనకు వాటా ఉన్నప్పటికీ జిహెచ్ఎంసి అధికారులు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నోటరీ పత్రాలపై నష్టపరిహారాన్ని ఎలా చెల్లించారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో తాను జిహెచ్ఎంసి కమిషనర్,జోనల్ కమిషనర్,డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, నగర పోలీస్ కమిషనర్,ఈస్ట్ జోన్ డిసిపి, అంబర్ పేట సిఐకి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. తప్పుడు పత్రాలను సృూష్టించి రాష్ట్రపరిహారం తీసుకున్న కత్తిరెడ్డి సులోచన, ఆమె కుమారులపై, దీనిపై ఎలాంటి విచారణ జరపకుండా చెక్కులను జారీ చేసిన జిహెచ్ఎంసి అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మహేశ్వరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డా.బి. నాగేందర్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా డా. బి. నాగేందర్ ఎంతో సమర్ధవంతమైన సేవలను అందించి, ఉస్మానియా ఆసుపత్రి చరిత్రలోనే కనివిని ఏరుగనిరీతిలో మరుగునపడిన ఉస్మానియా ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో రోగులకు మెరుగైన వైద్య సేవలతోపాటు,ఆసుపత్రిలో నెలకున్న పలు సమస్యలను పరిష్కరించడంలో ఎంతో కీలక పాత్రను పోషించారు. అంతేగాక, ఆసుపత్రి అభివృద్ధికి ఎంతగానో సేవలు అందించి,ఆసుపత్రి రూపురేఖలను మార్చివేశారు. ఉద్యోగుల బదిలీల కారణంగా డా. బి. నాగేందర్ ఉస్మానియా ఆసుపత్రినుంచి రిలీవ్ అయి,మహేశ్వరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి బదిలీ అయ్యారు. ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్‌గా డా. బి. నాగేందర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇదిలా ఉండగా మహేశ్వరంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో,ఈ ఆసుపత్రికి అనుబంధంగానున్న వనస్థలిపురం ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డా. బి. నాగేందర్ "మేజర్న్యూస్"తో మాట్లాడుతూ తాను గతంలో రెండేళ్ళపాటు ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తూ, పూర్తిస్థాయిలో ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఐదేళ్ళపాటు పనిచేసి,నిరంతరం ఆసుపత్రి అభివృద్ధి,వైద్యంకోసం వచ్చిన పేద,మధ్య తరగతి రోగులకు మెరుగైన వైద్యం అందించేదిశగా తనవంతు కృషి చేశానని ఆయన చెప్పారు. పాత భవనం శిథిలావస్థకు గురిఅయినప్పటికి, ఇన్ పేషంట్లకు కులీకుతుబ్ షా బిల్డింగ్‌లోనే తాత్కలికంగా ఇన్ పేషంట్ వార్డును ఏర్పాటుచేసి, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో తమ ఆసుపత్రి వైద్య నిపుణులు,డాక్టర్లు, సిబ్బంది ఎంతో కీలక పాత్రను పోషించారని ఆయన గుర్తు చేశారు. తాను ఆసుపత్రి రోగుల సౌకర్యార్థం,రోగులకు తగిన సౌకర్యాలు కల్పించడంలో పలు స్వచ్ఛంధ సంస్థలు అందించిన సేవలు తాను ఏప్పటికి మర్చిపోనని ఆయన చెప్పారు. అదేవిధంగా ఆసుపత్రిలో చిన్నపాటి మరమ్మతు పనులకోసం కావల్సిన నిధులను అందించడంలో టి.ఎస్.ఎం .ఐ.డి.సి.కూడ సంపూర్ణ సహకారాన్ని అందించిందని,అందరి సహకారంవల్లనే,ఉస్మానియా ఆసుపత్రిలో నెలకున్న సమస్యలను,తగిన వసతి సౌకర్యాలు,అభివృద్ధి పనులను చేపట్టేందుకు తగిన అవకాశం కలిగిందని,వారందరికి తాను పేరు,పేరున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా. బి. నాగేందర్ తెలిపారు.

# నిజాంపేట్‌లో వైభవంగా ఫలహారం బండి ఊరేగింపు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : బోనాల పండుగ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఫలహారం బండి ఊరేగింపు ముందు పోతురాజులు, వివిధ వేషధారణలతో కళాకారులు ప్రదర్శనలు, నృూఎత్యాలు అలరించాయి. బుధవారం నిజాంపేట్ లో కూన భరత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఉరేగింపు ఉత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే బోనాల పండుగ హైదరాబాద్ నగర సంస్కృూఎతికి చిహ్నంగా మారిందని అన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా బోనాల పండుగ నగరమంతా వైభవంగా జరిగిందని, నిజాంపేట్ లో ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపైన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కూన శరత్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు శాశ్వత అడ్డా కల్పించాలి : ఏఐటియుసి



కొంపల్లి మేజర్ న్యూస్ : జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ లో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదవశాత్తు మరణించిన సంఘటనలు, వ్యాపార మడిగల యాజమానులతో గొడవలు అయిన సంఘటనలు కూడా ఉన్నాయని, రాంకీ డంపింగ్ యార్డ్ పక్కనున్న ప్రభుత్వ స్థలంలో భవన నిర్మాణ కార్మికుల శాశ్వత అడ్డా కల్పించాలని ఏఐటియుసి సభ్యులు, కార్మికులు అధికారులను కోరారు. బుధవారం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటియుసి) యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు కార్మిక శాఖ అంజయ్య భవన్ యందు కలసి భవన నిర్మాణ కార్మికులకు శాశ్వత అడ్డా ప్రభుత్వం నిర్మించాలని, మౌలిక సదుపాయాలు అయినటువంటి మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, అలాగే కార్మికులకు ఐదు రూపాయల భోజనం సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కే ఏసురత్నం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వి శ్రీనివాసులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు వి హరినాధరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, నాగప్ప, జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు రాములు, సామ్యూల్, ముసలయ్య, యాదగిరి, రత్నం, ఆశప్ప, భవన నిర్మాణ సభ్యులు శ్రీను శంకర్ గిరి కళ్యాణ్ పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. ఢిల్లీలోని జంతర్ మంతర్ మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లంబా ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ కార్యదర్శి పుట్టల శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల 33% రిజర్వేషన్లు పరిపూర్ణముగా అమలు చేయాలనీ, అదేవిధంగా దేశంలో మహిళల పై జరుగుతున్న అకృూఎత్యాలను అరికట్టాలని కోరారు. మహిళల రక్షణ కోసం బిల్లులు పాస్ చేసినా వాటిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయిలో పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలి

### రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ



వనస్థలిపురం,మేజర్న్యూస్ః తెలంగాణ సామాజిక చైతన్య వేదిక కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సామా జిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదిర్శి, చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ హాజరై సమాజంలోని అనేక చట్టాలపై ఆర్టీఎ చట్టాన్ని ఉపయోగించి సమాచారాన్ని సేకరించి గ్రామీణ స్థాయిలో పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ నిధులు అందే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కమిటి నిర్ణయం మేరకు రంగారెడ్డి జిల్లాకు చెందిన పట్నం రమేష్ ని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా నియమిస్తు నియామక పత్రాన్ని అంతజేస్తు ఉత్తర్వులను జారీ చేశారు. కో ఆర్డినేటర్‌గా నియమితులైన పట్నం రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు సంస్థ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షులు నర్రి స్వామి కురుమ కు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు ముషం చంద్రశేఖర్, నరసింహా రాం, ప్రతిజ్ఞ చారి, కొలను ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోని మొత్తం 195 దేశాలకు ప్రయాణించిన రవిప్రభు

● ప్రపంచంలో ఈ అరుదైన ఘనత సాధించిన 280 మందిలో రవిపభ్రు ఒకరు ● అతను తన చివరి దేశమైన 195వ దేశం వెనిజులాను ఈ మధ్యనే సందర్శించాడు ● ప్రపంచంలో అత్యధికంగా ప్రయాణించిన తెలుగు వ్యక్తి




హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రపంచంలోని ప్రతి దేశాన్ని సందర్శించే పనిని తెలుగు వ్యక్తి రవి ప్రభు ఇప్పుడే సాధించాడు. ఈ అద్భుతమైన ఫీట్‌ని సాధించిన 300 మంది కంటే తక్కువ వ్యక్తులలో ఒకరిగా ఆయన గుర్తింపు పొందారు.రవి తన దేశమైన వెనిజులాలో 9 రోజులు గడిపాడు అప్పుడే తిరిగి వచ్చారు. అది అతని చివరి దేశంగా గుర్తించబడింది, అతని ప్రయాణ విజయాలను నోమాడ్ మానియా అనే వెబ్‌సైట్ ధృవీకరించారు. నోమాడ్ మానియా రవిని భారతదేశం నుండి వచ్చిన 1 యాత్రికునిగా ర్యాంక్ చేసింది. ప్రపంచంలో అత్యధికంగా ప్రయాణించిన తెలుగు వ్యక్తి కూడా అని కితాబు నిచ్చింది. రవి ప్రభు సోషల్ మీడియా ద్వారా తన ప్రయాణాలను డాక్యుమెంట్ చేస్తారు మరియు రవి తెలుగు ట్రావెలర్ పేరుతో ప్రసిద్ధ యూట్యూబ్ ఛానెల్ని కలిగి ఉన్నారు. ప్రతి దేశానికి వెళ్లిన తొలి తెలుగు వ్యక్తిగా ఇప్పుడిప్పుడే ఈ అరుదైన ఘనత సాధించాడు రవి ప్రభు. అతను అత్యధికంగా ప్రయాణించిన అతి కొద్దీ మంది భారతీయులలో ఒకడు, ఈ ఘనత సాధించిన మొదటి తెలుగు వ్యక్తి . బహుశా ఈ అరుదైన విశిష్టతను కలిగి ఉన్న కొద్దిమంది భారతీయులలో ఒకరు. ఈరోజు ఎఫ్టిసిసిఐ రెడ్ హిల్స్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 600 మందికి పైగా అంతరిక్షంలోకి వెళ్లారని, 6600 మంది ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించారని, ప్రపంచంలోని 850 కోట్ల మందిలో 280 మంది మాత్రమే ప్రతి దేశాన్ని సందర్శించారని అన్నారు. ప్రపంచంలో ఈ అరుదైన ఘనత సాధించిన 280 మందిలో రవిపభ్రు ఒకరు.27 ఏళ్ల కష్టపడి రవి ఈ స్థాయికి చేరుకున్నాడు. ఈ ప్రయాణాల కోసం అతను 25 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టాడు. 7.86 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు, భారీ అభిమానులతో, రవి విశాఖపట్నంకు చెందినవాడు. హైదరాబాద్‌లో చదువుకున్నాడు (హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, 1994-1996 సంవత్సరాలలో పొలిటికల్ సైన్స్‌లోమాస్టర్ చదివాడు) భూటాన్ అతను తన ప్రయాణాన్ని ప్రారంభించిన మొదటి దేశం, అక్కడ తన ఈ జర్నీని ముగించాలనుకుంటున్నాడు. అతను గర్వించదగిన తెలుగువాడు, భారతీయుడు. అతను దీన్ని కష్టపడి సాధించాడు. ఎన్నో కలలు కన్న ఒక ఘనత ఇది. రేసులో చాలా మంది భారతీయులు లేరు. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యధికంగా ప్రయాణించిన తెలుగు వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఈ తెలుగువాడు తన ఉద్యోగాన్ని కొనసాగిస్తూనే ప్రపంచంలోని ప్రతి దేశాన్ని సందర్శించాడు. అతని యూట్యూబ్ రవి ప్రభు తెలుగు ట్రావెల్లర్ ఛానెల్ అతని ప్రయాణ అనుభవాలను, అతని ప్రయాణాల గురించిన అంతర్దృష్టులను కలిగి ఉంది, అందులో అతను దారిలో ఎదుర్కొన్న సంస్కృతులు, వంటకాలు, వ్యక్తులతో సహా ప్రతి గమ్యస్థానంలోని అందాలను తన కెమెరాలో బంధించిన రవి వీడియోలు ప్రయాణ ప్రియులకు విజువల్ ట్రీట్‌గా ఉంటాయి. ప్రయాణం పట్ల రవికి ఉన్న అభిరుచి అతని వీడియోలలో స్పష్టంగా కనిపిస్తుంది. ప్రపంచాన్ని పర్యటించడానికి, అన్వేషించడానికి వారి కలలను కొనసాగించడానికి ఇతరులను ప్రేరేపించాలని అతను ఆశిస్తున్నాడు. రవి తన ఛానెల్ ద్వారా వివిధ దేశాల ప్రజల విభిన్న సంస్కృతులు, జీవనశైలిలో ఒక సంగ్రహావలోకనం అందించడం, భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాడు.అతను గత 27 సంవత్సరాలుగా ప్రయాణిస్తున్నాడు, అతను 1000కు పైగా విమానయాన సంస్థలలో 30 లక్షల ఎయిర్ మైళ్లు (చంద్రునికి ఎనిమిది సార్లు ప్రయాణించడానికి సమానమైన దూరం) ప్రయాణించాడు. కష్టపడి సంపాదించిన డబ్బును ఆ పర్యటనలకే పెట్టుబడిగా పెట్టాడు. ఇప్పుడు అతను తన జీవితకాల కలను నెరవేర్చుకున్నాడు, అతను జ్ఞానాన్ని పంచుకోవడంపై దృష్టి పెట్టాలనుకుంటున్నాడు. అతను విద్యా సంస్థలను సందర్శించి తన అపారమైన జ్ఞానాన్ని పంచుకోవాలనుకుంటున్నాడు. పుస్తకం రాయడంపై కూడా దృష్టి పెట్టనున్నారు. రవిని ఉటంకిస్తూ: 'ఒక రాష్ట్రం లేదా గమ్యస్థానానికి సంబంధించిన ఏదైనా పర్యాటక శాఖకు ముఖంగా ఉండటానికి కూడా నేను సిద్ధంగా ఉన్నాను. నేను పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో సంస్థలకు సహాయం చేయాలనుకుంటున్నాను. నేను విదేశాలకు వెళ్లినప్పుడు, నేను రాజస్థాన్, కేరళ, ఒరిస్సా టూరిజం ప్రమోషన్లను చాలా చూస్తాను. కానీ, తెలుగు రాష్ట్రాల్లోని ఏ ఒక్క టూరిజం ప్రమోషన్ నాకు కనిపించడం లేదు అని రవి చెప్పారు.ఇప్పుడు 40 ఏళ్లు పైబడిన రవి 9 సంవత్సరాల బాలుడిగా ఉన్నప్పుడు తన ప్రయాణాలను ప్రారంభించాడు. అతను సందర్శించిన మొదటి దేశం భూటాన్ మరియు తదుపరిది , అక్కడ అతను ఇప్పుడు తన ఉద్యోగి భార్య స్వాతి మరియు యుక్తవయసులో ఉన్న కుమార్తె అనౌష్కతో కలిసి నివసిస్తున్నాడు. అతను వెళ్లిన తర్వాత మొదటి దేశం నెదర్లాండ్స్. రవిపభ్రు 1996లో అమెరికా వెళ్లి అప్పటి నుంచి అక్కడే ఉంటున్నారు. అతను ముందు పని చేసేవాడు. తన ప్రయాణంలో ఎక్కువ భాగం, అతను పని చేస్తూనే కొనసాగాడు. అతను సంవత్సరం నుండి ఉద్యోగం వదిలి ఇప్పుడు స్వతంత్ర సలహాదారుగా ఈ తెలుగు వ్యక్తి తన కెరీర్, జీవనశైలి వృత్తి లేదా కుటుంబాన్ని పక్కన పెట్టకుండా ప్రపంచంలోని ప్రతి దేశాన్ని సందర్శించాడు. ఇది ఈ విజయాన్ని మరింత అపురూపంగా చేసింది.

# తోపులాటలు, అరెస్టులకు దారి తీసిన మధ్యాహ్న భోజన పథకం కార్మికుల చలో అసెంబ్లీ

● మధ్యాహ్న భోజన పథకం ప్రైవేట్ పరం చేసే ప్రతిపాదన వెనక్కితీసుకోవాలి ● మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి ● అడ్డుకున్న పోలీసులు తోపులాట, అరెస్టులు ● సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతో పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం ప్రైవేట్ పరంచేసే ప్రతిపాదనను వెనక్కితీసుకోవాలని, అలాగే వారు ఎదుర్కొటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేసారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంట చేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలువు మేరకు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన వందలాదిమంది వంట కార్మికులు హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి బుధవారం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చాడ వెంకట్ రెడ్డి తోపాటు అఖిల భారత మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జాతీయ అధ్యక్షులు డా. బి.వి. విజయలక్ష్మి, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల రాజు, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి డి కమలారెడ్డి ,రాష్ట్ర అధ్యక్షురాలు పి ప్రేంపావణి, ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వూసాల రమేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు వంటలు చేసి పెడుతున్న కార్మికులకు బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. అప్పులు తెచ్చి వంటలు వండి పెట్టిన వర్కర్స్ అప్పుల పాలై దుర్భర జీవితం గడువుతు న్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల మానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని అయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. బి.వి. విజయలక్ష్మి మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల చలో అసెంబ్లీ కార్యక్రమానికి అనుమతి రద్దు చేయడమేకాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులను అరెస్టు చేయడం చాలా అన్యాయం అన్నారు. గత 22, సంవత్సరాలుగా స్వంత డబ్బులు పెట్టి పాఠశాలలో వంటలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ పెట్టిన బిల్లులు సకాలంలో అందక పోయినా అరకొర వేతనాలు ఇచ్చినా. పనిచేస్తున్న వంట కార్మికులను తొలగించడానికి ప్రయత్నాలు చేయడం దుర్మార్గమన్నారు. సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతోని హరే రామ హరే కృాఎష్ణ




ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులతో చర్చించడం, ప్రైవేటింకరించే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేసారు. ఎస్. బాలరాజ్ మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వంట సరుకులు కోడిగుడ్లతో సహ అన్నీ ప్రభుత్వమే సరఫరా చేయాలని లేదా మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ 25 చెల్లించాలని, అలాగే ఈఎస్ఐ, పిఎఫ్, యూనీఫాం సదుపాయం కలిపించి, ప్రమాదాలు జరిగినప్పుడు పరిహారాలు, భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు కొరిమి సుగుణ, టి చక్రపాణి, కుంటాల రాములు,సహయ కార్యదర్శులు ధరుముల రామ్మూర్తి, మీస లక్ష్మణ్, కోశాధికారి ఆధి రంగారెడ్డి, సాయిలు, భోయిని ప్రసాద్, రామకృష్ణ, ముంతాజ్, పోలప్పోలు వెంకటేష్, భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం మధ్యాహ్న భోజన పథకం కార్మికులు చలో అసెంబ్లీ ర్యాలీ గా బయలుదేరగా, హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద పోలీసులు భారీగా మోహరించి అడ్డుకొనగా, పోలీసులకు ఆందోళనకారులకు వాగ్వాదం జరిగి, తోవులాటవరకు వెళ్ళింది. పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించారు.

# కోఠిలోని ఎన్.హెచ్.ఎం.కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించిన ఆశా వర్కర్లు

నిరసన ధర్నాకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన ఆశా వర్కర్లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అడుగడుగునా అరెస్టులు...తీవ్రమైన పోలీసుల నిర్బంధాలు...అయినప్పటికి, అన్ని ఆటంకాలను అధిగమించి, వేలాదిమంది ఆశా వర్కర్లు కోఠిలోని ఎన్.హెచ్.ఎం. కమీషనర్ కార్యాలయంవద్ద మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ధర్నాను నిర్వహించారు. చర్చల పేరుతో అధికారులు రెండు గంటలపాటు కాలయాపన చేయడంతో, నోడల్ అధికారికి వినతిపత్రం అందజేసి,వెళ్ళిపోవాలని పోలీసులు బలంతం చేశారు. ఈ నిర్ణయాన్ని ఆశా వర్కర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. కమీషనర్ గారు వస్తేనే, తాము ధర్నాను విరమింపజేస్తామని ఆశా వర్కర్లు కార్యాలయం ప్రాంగణంలో భీస్మించికూర్చున్నారు. కొంత మంది ఆశా వర్కర్లు మొదటి గేట్ పైకి ఏక్కి లోపల గేట్ వద్దకు వచ్చి మరింత బైఠాయించారు. ఇంకొందరు మెయిన్ రోడ్డునగల గేట్‌వద్ద బైఠాయించారు. మరికొందరు సిగ్నల్‌వద్ద రోడ్డుమీదే పడుకుని తమ నిరసనను వ్యక్తంచేశారు. దీంతో ఈ పరిసరాలన్ని ఆశా వర్కర్ల నినాదాలతో హోరెత్తింది. తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తింది. గత్యంతరంలేక ఇక్కడి పరిస్థితిని పోలీసు అధికారులు నేరుగా ఆరోగ్య శాఖ కమీషనర్‌కు వివరించడంతో ఏట్టకేలకు ఆయన మెట్టుదిగి,ఆశా వర్కర్లు నిరసన దీక్ష చేస్తున్న ధర్నావద్దకు వచ్చి,వారినుంచి డిమాండ్ల వినతిపత్రాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఫిక్సడ్ వేతనం రూ.18,000ల నిర్ణయంపైన ఆశా వర్కర్లు కోరుతున్న ఆర్జీని తప్పకుండా ప్రభుత్వానికి తగిన నివేదికను పంపుతానని, రూ.50లక్షల ఇన్సూరెన్స్ కోసం బ్యాంక్ వాళ్ళతో మాట్లాడుతున్నామని, మూడు నెలల్లో తగిన జి.ఓ.ను జారీచేస్తామని, ఆగస్టులోగా ప్రింటెడ్ రిజిస్టర్స్ సప్లయి చేస్తామని, మట్టి ఖర్చులు రూ.50,000ల జి.వో. జారీ చేస్తామని, పల్స్ పోలియో డబ్బులు వచ్చాయని,వెంటనే వాటిని చెల్లిస్తామని, ఇతర పెండింగ్ బిల్లులు వచ్చేలా చూస్తామని,స్కూటమ్ డబ్బాలు ఆశాలతో మోపించకూడదని పైనుంచి సర్క్యూలర్ ఇస్తామని, ఏ.ఎన్.ఎం.,జి.ఎన్.ఎం.పోస్టుల్ల ప్రమోషన్,రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షన్,20 రోజుల క్యాజువల్ సెలవులు,ఆరు నెలల మెడికల్ సెలవులు తదితర 24 డిమాండ్స్‌పై స్పందిస్తూ వీటి పరిష్కారంకోసం కృషి చేస్తానని తగిన హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి నీలాదేవి, కోశాధికారిణి పి. గంగమణి, ఆఫీస్ బేరర్స్ ఎం. శ్రీలత, ఎం. కొండాలక్ష్మి, పద్మ,వరలక్ష్మి,సునీత, లత, కళావతి, రాష్ట్ర నాయకులు ఎం. మీనా, వెంకటమ్మ, సుశీల, సమ్మక్క, శ్రీవాణి, ఉపేంద్ర, సావిత్ర, ప్రవీణ, బుచ్చమ్మ, బాలమణి, సునీత, రేవతి, మంగమ్మతోపాటు వేలాది మంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## సాంప్రదాయం నుండి ఆధునికత వరకు,

# వృద్ధుల సంరక్షణను పునర్నిర్వచిస్తున్న అసిస్టెడ్ లివింగ్



హైదరాబాద్ ,మేజర్ న్యూస్: కుటుంబ నిర్మాణా లు అభివృఎద్ధి చెందుతున్నప్పుడు సాంప్రదాయ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగవుతున్నందున, పెరుగుతున్న వృఎద్ధుల సంఖ్య ఒంటరిగా, జీవిత భాగస్వామితో మాత్రమే జీవిస్తున్నారు. ప్రస్తుతం, భారతదేశంలోని వృఎద్ధుల జనాభాలో 20% మంది ఈ పరిస్థితిలో ఉన్నారు. జనాభాలో ఈ మార్పు వృఎద్ధులు సురక్షితంగా,ఆరోగ్యంగా సంతోషంగా జీవించగలిగే వాతావరణాన్ని సృఎష్టించవలసిన అవసరాన్ని హైలైట్ చేస్తుంది. భారతదేశంలో,ఆధునిక అసిస్టెడ్ లివింగ్ సౌకర్యాల రాకతో వృఎద్ధుల సంరక్షణలో గొప్ప పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ సౌకర్యాలు సాంప్రదాయ వృఎద్ధాశ్రమాల నుండి గణనీయమైన వ్యత్యాసాన్నిసూచిస్తాయి, గౌరవప్రదమైన వృఎద్ధుల జీవితానికి కొత్త ప్రమాణాన్ని అందిస్తాయి. ఇటీవలి సిబిఆర్ఈ నివేదిక ప్రకారం, భారతదేశంలోని సీనియర్ లివింగ్ ప్రాజెక్ట్లలో ఎక్కువ భాగం దక్షిణాది నగరాలైన బెంగళూరు,చెన్నై, కోయంబత్తూర్లలో కేంద్రీకృఎతమై ఉన్నాయి, ఇవి దేశం యొక్క మొత్తం ఇన్వెంటరీలో 40% వాటాను కలిగి ఉన్నాయి. అయితే ప్రస్తుతం హైదరాబాద్లో ఇలాంటి సేవలు కొరవడుతున్నాయి.అసిస్టెడ్ లివింగ్ సౌకర్యాలు వారి నివాసితుల గౌరవం జీవన నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తాయి. వృఎద్ధాశ్రమాల వలె కాకుండా, ఒకే పరిమాణానికి సరిపోయే విధానాన్ని కలిగి ఉంటాయి,ఈ సౌకర్యాలు వ్యక్తిగత అవసరాలు ప్రాధాన్యతలను అందిస్తాయి. వారు ప్రతి నివాసి అవసరాలకు అనుగుణంగా స్నానం చేయడం, దుస్తులు ధరించడం మందుల నిర్వహణ వంటి రోజువారీ కార్యకలాపాలతో సహా వ్యక్తిగతీకరించిన సంరక్షణ ప్రణాళికలను అందిస్తారు. ఈ వ్యక్తిగతీకరించిన విధానం సీనియర్లు వారికి అవసరమైన మద్దతును అందుకుంటూ వారి స్వతంత్రతను సాధ్యమైనంత వరకు కొనసాగించేలా చేస్తుంది.అసిస్టెడ్ లివింగ్ సౌకర్యాలు వృఎద్ధాశ్రమాల మధ్య ఉన్న అద్భుతమైన తేడాలలో ఒకటి అవి అందించే సౌకర్యాలలో ఉంది. అవసరమైన అన్ని సౌకర్యాలతో కూడిన సౌకర్యవంతమైన గృఎహాలను పోలి ఉండేలా ఆధునిక సహాయక జీవన సౌకర్యాలు రూపొందించబడ్డాయి. విశాలమైన వ్యక్తిగత గదులు లేదా అపార్ట్మెంట్లు,సాముహిక భోజన ప్రాంతాలు, వినోద ప్రదేశాలు మరియు వైద్య సదుపాయాల అందుబాటు వరకు,ఈ సౌకర్యాలు మొదటి స్థానంలో ఉంచుతాయి.దీనికి విరుద్ధంగా, వృఎద్ధాశ్రమాలు తరచుగా తగిన మౌలిక సదుపాయాలు సౌకర్యాలను కలిగి ఉండవు, నివాసితులు రాజీపడిన జీవన అనుభవాన్ని కలిగి ఉంటారు.అసిస్టెడ్ లివింగ్ సౌకర్యాల్లో అత్యుత్తమంగా ఉండే మరో కీలకమైన అంశం వారి అందించే సంరక్షణ నాణ్యత. ఈ సౌకర్యాలు నర్సులు సంరక్షకులతో సహా శిక్షణ పొందిన నిపుణులను నియమించు కుంటాయి. వారు నివాసితుల అవసరాలను తీర్చడానికి 24 గంటలు అందుబాటులో ఉంటారు. మెడికల్ కేర్ మరియు ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్లు సదుపాయం ఉంటాయి, ఏదైనా ఆరోగ్య సమస్యల విషయంలో తక్షణమే శ్రద్ధ చూపేలా చేస్తుంది. ఈ వృఎత్తిపరమైన సంరక్షణ సెటప్ వృఎద్ధాశ్రమాలతో పూర్తిగా విభేదిస్తుంది, ఇక్కడ సంరక్షణ లభ్యత నాణ్యత గణనీయంగా మారవచ్చు, తరచుగా శిక్షణ పొందిన సిబ్బంది మరియు వైద్య సదుపాయాలు ఉండకపోవచ్చు. అసిస్టెడ్ లివింగ్ సౌకర్యాలలో భద్రత, రక్షణ చాలా ముఖ్యమైనవి. నివాసితులకు సురక్షితమైన వాతావరణాన్ని నిర్ధారించడానికి వారు నిఘా వ్యవస్థలు నియంత్రిత యాక్సెస్ పాయింట్ల వంటి భద్రతా చర్యలను కలిగి ఉన్నారు. నివాసితులు వారి కుటుంబాలు ఇద్దరికీ ఈ మనశ్శాంతి చాలా ముఖ్యమైనది, ముఖ్యంగా వృఎద్ధులు ప్రమాదాలు అత్యవసర పరిస్థితులకు గురయ్యే అవకాశాలను పరిగణనలోకి తీసుకొని వారి సంరక్షణకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తారు.అసిస్టెడ్ లివింగ్ సౌకర్యాలు నివాసితులలో కమ్యూనిటీ సామాజిక నిమగ్నతను పెంపొందిస్తాయి. వారు సామాజిక కార్యకలాపాలు, విహారయాత్రలు సీనియర్ల మధ్య పరస్పర చర్య స్నేహాన్ని ప్రోత్సహించే ఈవెంట్లను నిర్వహిస్తారు. ఈ చురుకైన సామాజిక జీవితం నివాసితుల మానసిక శ్రేయస్సు మానసిక ఆరోగ్యానికి గణనీయంగా దోహదపడుతుంది, వృఎద్ధాశ్రమాలలో తరచుగా ప్రబలంగా ఉండే ఒంటరితనాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. తక్కువ పర్యవేక్షణతో పనిచేసే వృఎద్ధాశ్రమాల వలె కాకుండా, అసిస్టెడ్ లివింగ్ సౌకర్యాలు నియంత్రణ ప్రమాణాలు మరియు తనిఖీలకు లోబడి ఉంటాయి. ఇది వారు భద్రత, పరిశుభ్రత, సంరక్షణ నాణ్యత మరియు కార్యాచరణ పద్ధతులకు సంబంధించిన మార్గదర్శకాలకు కట్టుబడి ఉన్నారని నిర్ధారిస్తుంది. కుటుంబాలు తమ ప్రియమైనవారు సంరక్షణ మరియు సేవ యొక్క కఠినమైన ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న సదుపాయంలో నివసిస్తున్నారని తెలుసుకోవడం ద్వారా మనశ్శాంతిని పొందవచ్చు.అసిస్టెడ్ లివింగును ఎంచుకోవడం అనేది వృఎద్ధుల జీవన నాణ్యతను గణనీయంగా మెరుగుపరిచే కీలకమైన నిర్ణయం. అసిస్టెడ్ లివింగ్ సౌకర్యాలు సురక్షితమైన మరియు సహాయక వాతావరణాన్ని అందిస్తాయి, ఇక్కడ వృఎద్ధులు అవసరమైన సంరక్షణను పొందుతూ వారి స్వాతంత్ర్యాన్ని ఆస్వాదించవచ్చు. వారు తమ ప్రియమైనవారు సురక్షితమైన పెంపొందించే వాతావరణం లో ఉన్నారని తెలుసుకుని,కుటుంబాలకు మనశ్శాంతిని అందిస్తారు. వృఎద్ధుల ప్రస్తుత జీవన పరిస్థితి వారి భద్రత, ఆరోగ్యం శ్రేయస్సుకు హామీ ఇవ్వనప్పుడు,వారిని అసిస్టెడ్ లివింగ్ సదుపాయానికి తరలించడానికి సరైన సమయమని నిర్ణయం తీసుకునే వ్యక్తి తప్పనిసరి గా గుర్తించాలి. ముఖ్యమైన సూచికలలో స్నానం చేయడం, దుస్తులు ధరించడం మందుల నిర్వహణ వంటి రోజువారీ కార్యకలాపాలను నిర్వహించడంలో ఇబ్బంది, తరచుగా ప్రమాదాలు లేదా పడిపోవడం, సామాజిక ఒంటరితనం అనుభవించడం శారీరక లేదా మానసిక ఆరోగ్యం లో గుర్తించదగిన సూచనలు కనపడుతాయి. అదనంగా, ప్రాథమిక సంరక్షకుడు అలసటకు గురవుతున్నట్లైతే లేదా వృఎద్ధుడికి ఇంట్లో అందించబడే దానికంటే ఎక్కువ వైద్య సంరక్షణ మరియు పర్యవేక్షణ అవసరమైతే, అసిస్టెడ్ లివింగును పరిగణించాల్సిన సమయమని గుర్తించాలి. ముందస్తుగా ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల సంక్షోభాలను నివారించవచ్చు, దీని ఫలితంగా వృఎద్ధులకు మరింత సౌలభ్యంతో జీవన నాణ్యత మెరుగుపడుతుంది.ముగింపులో, అసిస్టెడ్ లివింగ్ సౌకర్యాలు భారతదేశంలో వృఎద్ధుల సంరక్షణకు ప్రగతిశీల విధానాన్ని సూచిస్తాయి, సాంప్రదాయ వృఎద్ధాశ్రమాలకు ఆధునిక, గౌరవప్రదమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి. వ్యక్తిగతీకరించిన సంరక్షణ, సౌకర్యవంతమైన జీవన వాతావరణాలు, వృఎత్తిపరమైన మద్దతు సామాజిక నిమగ్నతపై దృఎష్టితో, ఈ సౌకర్యాలు సీనియర్ల జీవనానికి కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తాయి. నాణ్యమైన వృఎద్ధుల సంరక్షణ కోసం డిమాండ్ పెరుగుతూనే ఉంది, అసిస్టెడ్ లివింగ్ సౌకర్యాలు మన సీనియర్ సిటిజన్లకు మెరుగైన జీవన నాణ్యతను వాగ్దానం చేస్తాయి.హైదరాబాద్లో త్వరలో ఏర్పాటు చేయనున్న అతుల్య సీనియర్ కేర్ కొత్త సదుపాయం నగరంలోని వృఎద్ధుల అవసరాలను తీర్చేందుకు హామీ ఇస్తుంది. అనేక నగరాల్లో కారుణ్య సంరక్షణ సమగ్ర సేవలకు ప్రసిద్ధి చెందిన అతుల్య, హైదరాబాద్లో తన ఉనికిని విస్తరించడానికి సిద్ధంగా ఉంది. ఈ విస్తరణ వృఎద్ధులకు వారి శ్రేయస్సు జీవన నాణ్యతకు ప్రాధాన్యతనిచ్చే ప్రపంచ స్థాయి సౌకర్యాలకు ప్రాప్తిని అందిస్తుంది. నగరం అభివృఎద్ధి చెందుతున్నందున, దాని సీనియర్ సిటిజన్ల అభివృఎద్ధి చెందుతున్న అవసరాలకు మద్దతు ఇవ్వడంలో అసిస్టెడ్ లివింగ్ సౌకర్యాలు కీలక పాత్ర పోషిస్తాయి.






కాప్రా,మేజర్ న్యూస్. తెలంగాణ నూతన గవర్నర్ గా నియమితులైన విష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో లో బుధవారం బిఆర్ఎస్ శాసనసభా పక్ష సభ్యులతో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గవర్నర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణాం సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో అవగాహన



కందుకూరు, మేజర్న్యూస్ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ అనిల్ కుమార్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం కందుకూరు గ్రామంలో పౌరసంబంధాల శాఖల ఆధ్వర్యంలో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ప్రజలు పరిసరాలలో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల నివారణ తగ్గించ వచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలని, చెట్టు మనిషికి ప్రాణవాయువును అందిస్తుందని, స్వచ్ఛమైన ఆరోగ్యం సాధించాలంటే చెట్లను పెంచాలని అన్నారు. కార్యక్రమంలో లింగా శ్రీనివాస్, ఎల్.నిఖిలేశ్వర్, జి.ఈశ్వర్, జి.సంతోష్,ఎం.రాజేశ్వరి, వసంత లక్ష్మి, టి.సునిత,ఎం.జ్యోష్ణ, సత్యావాణి, కరుణ, ఎల్.దీక్షిత, కే.అపూర్వ,అమూల్య, జి.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులంతా ఆగస్టు 5లోగా రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలి



– మాడ్గుల మండల వ్యవసాయాధికారి గౌతమ్

మాడ్గుల, మేజర్న్యూస్ : మాడ్గుల మండలంలో జూన్ 28నాటికి తెలంగాణ ప్రభుత్వం ద్వారా కొత్త పట్టాదారు పాసుబుక్కులు పొందిన రైతులతో పాటు గతంలో రైతుభీమాకు దరకాస్తు చేసుకోని వారందరు ఆగస్టు 5వ తేదిలోగా రైతుభీమాకు దరకాస్తు చేసుకోవాలని మాడ్గుల మండల వ్యవసాయాధికారి కె.గౌతమ్ కోరారు. 18నుండి 59యేండ్ల వ యసు కలిగిన రైతులు రైతుభీమాకు అర్హులని, దరకాస్తు చేసుకునే అర్హులైన రైతులంతా తమ భూమి పట్టాదారుపాసు బుక్, నామినీ ఆధార్ కార్డు, రైతు ఆధార్కార్డు జిరాక్స్ కాపీలను దరఖాస్తు ఫారానికి జతచేసి ఆయా క్లస్టర్లకు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారులకు భీమా పొందగోరు రైతు స్వయంగా వచ్చి అందజేయాలని ఏ.ఓ గౌతమ్ కోరారు. ఈ మేరకు రైతు భీమా దరకాస్తులకు కావాల్సిన ధృవపత్రాలు, తుదిగడువు వివరాలను బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్ను సత్కరించిన కడ్తాల్ మాజీ జడ్పిటిసి

కడ్తాల్, మేజర్న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్నాయక్లను బుధవారం కడ్తాల్ మాజీ జడ్పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్నాయక్ మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్ను ఆయన చాంబర్లో కలిసి శాలువాలతో సత్కరించి గిరిజనాభివృద్ధికి ప్రత్యేక చొరవచూపాలని కోరినట్లు ఆయన వెల్లడించారు.అదే విధంగా లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్నాయక్ను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపినట్లు మాజీ జడ్పిటిసి వివరించారు. ఈమేరకు తన వినతిపై రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్ సానుకూలంగా స్పందించి గిరిజనుల అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని భరోసానిచ్చినట్లు దశరథ్నాయక్ తెలిపారు.

